మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
18వ వసంతంలోకి

మంగళవారం 25 ఫిబ్రవరి 2025 పేజీలు 8

## వేసవిలో అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా చేయలి

**- కలెక్టర్ సిక్తా పట్నాయక్**



**నారాయణపేటజిల్లా ప్రతినిధి మేజర్‌న్యూస్:** జిల్లాలో రానున్న వేసవిలో డిమాండ్‌కు అణుగుణంగా ఎలాంటి అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా చేయిలని స్థానిక జిల్లా కలెక్టర్ విద్యుత్ అధికారులకు సూచించారు. సోమవారం నారాయణపేట విద్యుత్ శాఖ ఎస్.ఈ. కార్యాల యంలో ఏర్పాటు చేసిన సమీక్షా సమావేశంలో ఎలాంటి ఓవర్ లోడ్ లేకుండా నాణ్యమైన విద్యుత్ సరఫరాకు చర్యలు చేపట్టాలని కలెక్టర్ విద్యుత్ అధికారులకు సూచించారు. గత అనుభవాలను దృష్టిలో పెట్టుకొని ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు. జిల్లాలో ఎక్కడ విద్యుత్ అంతరాయం

మిగతా 2లో

# సహాయక చర్యలు కొనసాగుతున్నాయి

**- ఎస్ఎల్‌బీసీ ప్రమాద సంఘటన స్థలాన్ని పరిశీలించిన మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి. మాజీ మంత్రి జానారెడ్డి**



**అచ్చంపేట మేజర్‌న్యూస్ :** అచ్చంపేట నియోజకవర్గం అమ్రాబాద్ మండలం దోమలపెంటలో గల ఎస్ఎల్బిసి తన్నల్‌లో చిక్కుకున్న ఎనిమిది మంది సిబ్బంది కోసం ఆర్మీ నేవీ ఎండి ఆర్ ఎఫ్ బృందాలు కొనసాగిస్తున్న సహాయక చర్యలను సోమవారం స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణతో మరియు మాజీ మంత్రి జానారెడ్డి మరియు నాగార్జున సాగర్ ఎమ్మెల్యే రఘువీర్ రెడ్డి, ఎమ్మెల్యే బాలు నాయకులతో కలిసి మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి సహాయక చర్యలను పర్యవేక్షించారు. అనంతరం నేతలతో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ ఎస్–ఎల్‌బిసి సంఘటన ప్రమాద పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నారు అధికారులు. సహాయక చర్యలను దగ్గరుండీ పర్యవేక్షిస్తున్న%శీ% పరిస్థితిని తెలుసుకోవడం జరిగిందని సొరంగంలో చిక్కుకున్న 8 మంది కార్మికులను కాపాడేందుకు మూడోరోజు నిర్విరామంగా కొనసాగిన సహాయక చర్యలను మంత్రులు జానారెడ్డి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఎమ్మెల్యేలు దగ్గరుండీ పర్యవేక్షించారని అన్నారు. సహాయక చర్యల్లో ఇండియన్ ఆర్మీతో పాటు ఇండియన్ నేవీ కూడా రంగంలోకి దిగాయని. ఇప్పటికే ఎన్డీఆర్‌ఎఫ్, ఎస్డీఆర్‌ఎఫ్ ఏజెన్సీలు సంయుక్తంగా రెస్క్యూ ఆపరేషన్ నిర్వహిస్తున్నాయని, కార్మికులను రక్షించేందుకు అన్ని విధాలా ప్రయత్నాలు కొనసాగించాలని, ఏ ఒక్క అవకాశాన్ని కూడా వదలొద్దని ముఖ్యమంత్రి అధికారులను అప్రమత్తం చేశారని అన్నారు.సొరంగంలో వస్తున్న నీరు సహాయక చర్యలకు ఆటంకంగా మారిందని, నిరంతరం నీటిని బయటకు తోడేయటంతో పాటు సొరంగంలోనికి ఆక్సిజన్ అందించే ఏర్పాట్లు చేసినట్లు అధికారులు మంత్రులకు గ వివరించారు. టన్నెల్‌లో కూలిన మట్టి దిబ్బలను తొలగించి ప్రమాదం జరిగిన చోటికి చేరుకునే ప్రత్నామ్నాయ మార్గాలు పరిశీలిస్తున్నట్లు తెలిపారు.





## ప్రజావాణి సమస్యలను వెంటనే పరిష్కరించాలి

**- కలెక్టర్ విజయేందిర బోయి**



**పాలమూరు మేజర్‌న్యూస్:** ప్రజావాణి కార్యాలయంలో ప్రజల నుండి అందిన అర్జీలను సత్వరం పరిష్కరించాలని కలెక్టర్ విజయేందిర బోయి తెలిపారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ఆమె ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. వివిధ ప్రాంతాలకు చెందిన 135 మంది అర్జీలను కలెక్టర్ స్వీకరించారు. అట్టి ఆర్జీలను పరిశీలించి సత్వరమే పరిష్కారం చేయాలని అధికారులను సూచించారు. ప్రజావాణిలో రెవెన్యూ,పంచాయతీ రాజ్,మున్సిపాలిటీ,బి.సి. అభివృద్ధి శాఖ,.బ్యాంకింగ్ తదితర శాఖలకు చెందిన అర్జీలు స్వీకరించారు. ప్రజావాణి అర్జీలు పెండింగ్ లేకుండా అధికారులు చూడాలని సూచించారు. అనంతరం జిల్లా అధికారులతో మాట్లాడుతూ వేసవి కాలం పూర్తి అయ్యే వరకు త్రాగు నీరు,విద్యుత్ సరఫరా పై మండలం లోని గ్రామాల వారీగా మండల ప్రత్యేక అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్ సూచించారు. ఎండలు తీవ్రత ఉష్ణోగ్రతలు పెరుగుతున్నందిన అప్రమత్తంగా ఉండాలని, వడ దెబ్బ బారిన పడకుండా అధికారులు అవగాహన కలిగించాలని అన్నారు.పంచాయతీ కార్యదర్శుల తో సమావేశం ఏర్పాటు చేసి త్రాగు నీరు,విద్యుత్,వేసవి ఉష్ణోగ్రతల పై సమీక్షించాలని అన్నారు. సంక్షేమ వసతి గృహాలు,కె.జి.బి.వి.లు,గురుకుల పాఠశాలలు రెగ్యులర్ గా మండల ప్రత్యేక అధికారులు తనిఖీ నిర్వహించి ఎక్కడైనా అత్యవసర రిపేర్ లు అవసరం ఉంటే వెంటనే ప్రతిపాదనలు సమర్పించాలని అన్నారు. పారిశుధ్యం,స్వచ్ఛత వంటి అంశాలు,ఇతర సమస్యలు ఉంటే ఆయా గురుకుల పాఠశాల లు,సంక్షేమ వసతి గృహాలు,కె.జి.బి.వి లకు సూచనలు చేస్తూ సరిదిద్దుటకు సంబంధిత వార్డెన్ లు,ప్రిన్సిపాల్ లకు ఆదేశాలు జారీ చేసి తీసుకున్న చర్యల నివేదికలు సమర్పించాలని ఆదేశించారు. సమావేశం లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్,రెవెన్యూ అదనపు కలెక్టర్ మోహన్ రావు,అర్.డి. ఓ నవీన్,జడ్.పి.సి. ఈ. ఓ, అడిషనల్ కలెక్టర్లు కదిరవన్ పలని, డాక్టర్ జి ముకుంద రెడ్డి, డిఆర్ఓ ఈ వెంకటాచారి, జిల్లా పరిశ్రమ కేంద్రం జి యం పవన్ కుమార్, జిల్లా వైద్యాధికారి డాక్టర్ వెంకటి , జిల్లా సంక్షేమ అధికారి అక్కేశ్వరరావు, జిల్లా గిరిజన సంక్షేమ అధికారి కోటజీ, ఈ డి ఎస్ సి కార్పొరేషన్ రమేష్,జిల్లా అధికారులు పాల్గొన్నారు

### బాల్య వివాహాలను అరికట్టేందుకు

## అధికారులు చర్యలు తీసుకోవాలి

**- జిల్లా కలెక్టర్ ఆదర్శ సురబి**



**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** జిల్లాలో బాల్య వివాహాలు జరుగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. ప్రధానమంత్రి 2015 జనవరి, 22న బేటి బచావో బేటి పడావో కార్యక్రమాన్ని ప్రారంభించి 10 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా జనవరి, 22 నుంచి మార్చి 8 వరకు మహిళా సాధికారత, అమ్మాయిల సంరక్షణ సాధికారత పై సంక్షేమ శాఖ ద్వారా జిల్లాలో పలు అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుచున్నది. అందులో భాగంగా సోమవారం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జిల్లా స్థాయి సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో బాల్య వివాహాలు పూర్తిగా అరికట్టడం, అమ్మాయిలకు రక్తహీనత నుండి విముక్తి కల్పించడం, మంచి విద్యాభ్యాసాలు అందించడం జరగాలన్నారు. ఎక్కడైనా బాల్య వివాహాలు జరుగుచున్నట్లు తెలిస్తే ఎవరైనా సరే వెంటనే 1098 టోల్ ఫ్రీ నెంబరుకి ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలని సూచించారు. బాల్య వివాహాలు చేసే తల్లిదండ్రుల తో పాటు పెళ్లికి సహకరించే వారిపై, పెళ్లి చేసే అర్చకుడు లేదా ఖాజీ, పాస్టర్‌లపై కేసులు నమోదు చేయడం జరుగుతుందనీ అవసరం అయితే బైండోవర్ చేయడం జరుగుతుందని హెచ్చరించారు. వనపర్తి జిల్లాలో ప్రతి వెయ్యి మంది పురుషులలో కేవలం 888 మంది మహిళలు మాత్రమే ఉన్నారని ఈ ఆంతర్యాన్ని క్రమంగా తగ్గించే ప్రయత్నం చేయాలని లైన్ డిపార్ట్మెంట్ అధికారులను ఆదేశించారు. అమ్మాయిల్లో రక్తహీనతను పారద్రోలడానికి వైద్య శాఖ, సంక్షేమ శాఖలు సమన్వయంతో పనిచేయాలని, చిన్న పిల్లల్లో సరైన ఎదుగుదల లేని పిల్లలను ఎన్.ఆర్.సి

మిగతా 2లో

### ప్రభుత్వా పథకాలు పొందాలంటే

## ఆధార్ అప్‌డేట్ తప్పనిసరి

**- జిల్లా కలెక్టర్ బి.యం సంతోష్**



**గద్వాల మేజర్ న్యూస్:** ఆధార్ కార్డు అన్ని సేవలకు కీలకమైనదిగా మారిందని,ప్రతి ఒక్కరూ ఆధార్ కార్డు కలిగి ఉండి, తమ వివరాలు, బయోమెట్రిక్‌ను నవీకరించుకోవాలని జిల్లా కలెక్టర్ బి.యం సంతోష్ తెలిపారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ లో కలెక్టర్ అధ్యక్షతన జిల్లా స్థాయి ఆధార్ మానిటరింగ్ కమిటీ సమావేశం జరిగింది. హైదరాబాద్ నుండి వీ.సీ ద్వారా యుఐడిఏఐ డిప్యూటీ డైరెక్టర్ చైతన్య రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలు, పౌర సేవలు పొందాలంటే ఆధార్ అప్ డేట్ తప్పనిసరి అని అన్నారు. ఆధార్ ఆధారంగా కొనసాగుతున్న సేవలను భవిష్యత్తులో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా కార్డు వివరాలు పునరుద్ధరించుకోవాలని పేర్కొన్నారు. పుట్టిన శిశువు మొదలుకుని ఐదేళ్ల లోపు చిన్నారులందరికి తప్పనిసరిగా తల్లిదండ్రులు ఆధార్ నమోదు చేసేలా తగిన చర్యలు తీసుకోవాలన్నారు. 5 నుంచి 15 సంవత్సరాల లోపు గల ప్రతి ఒక్కరికి తప్పనిసరిగా బయోమెట్రిక్ అప్డేట్ చేయించాలని సూచించారు. ఆధార్ కార్డులో చిన్న మార్పులకు నివాస ధృవపత్రం సరిపోతుందని, అయితే జన్మతేదీ సవరణకు తప్పనిసరిగా జన్మ ధృవపత్రం అవసరం అని స్పష్టం చేశారు.జన్మ ధృవపత్రాల జారీ ప్రక్రియను వేగవంతం చేయాలని మున్సిపల్ కమిషనర్లు మరియు ఆర్డీవో కు ఆదేశించారు. విద్యార్థులు అపార్ కార్డు కోసం నమోదు చేసుకునే ముందు, వారి ఆధార్ వివరాలు సక్రమంగా ఉండేలా చూడాలని సూచించారు. పాఠశాలల్లోని విద్యార్థులందరి ఆధార్ బయోమెట్రిక్ ను అప్ డేట్

మిగతా 2లో

సూర్య
www.suryaa.com
మంగళవారం
25 ఫిబ్రవరి 2025

## వేసవిలో అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా చేయాలి

(మొదటిపేజీ తరువాయి)

ఏర్పడినా వెంటనే 1912 కు టోల్ ఫ్రీ నెంబర్ కు విద్యుత్ వినియోగదారులు ఫోన్ చేసే విధంగా ప్రజలకు ఈ నెంబర్ తెలిసే విధంగా ప్రచారం చేయాలని కలెక్టర్ చెప్పారు. జిల్లాలో విద్యుత్ ఎంత వినియోగం ఉంది. దానికి తగ్గట్లు శాఖ పరంగా తీసుకుంటున్న చర్యల పై వివరాలను స్థానిక ఎస్.ఈ. సంజీవరెడ్డి కలెక్టర్ కు వివరించారు. ఈ సమావేశంలో ఆపరేషన్ డిఈ.డి.ఎల్. నర్సింహా రావు, డిఈ. శ్రీనివాస్, డిఈటి. జీతేందర్, ఏడి శ్రీనివాస్, ఏఈ లు ఉన్నారు.

## అధికారులు చర్యలు తీసుకోవాలి

(మొదటిపేజీ తరువాయి)

సెంటరుకు పంపించాలని ఆదేశించారు. సుకన్య సమృద్ధి యోజన అమ్మాయిల చదువులు, పెళ్లి కొరకు కేంద్ర ప్రభుత్వం సుకన్య సమృద్ధి యోజన పథకం తెచ్చిందన్నారు. ఈ పథకం ద్వారా ప్రతి అమ్మాయి పేరున తల్లిదండ్రులు సుకన్య సమృద్ధి యోజన చేసి ప్రతి నెల కొంత మొత్తం జమ చేస్తే అమ్మాయి యుక్త వయస్సు వచ్చేనాటికి ప్రతి సంవత్సరం 8.6 శాతం వడ్డీతో కలిపి ఇస్తారని ఇది చాలా పెద్ద మొత్తం వస్తుందని తెలియజేశారు. జిల్లాలోని ప్రతి తల్లిదండ్రులు సుకన్య సమృద్ధి యోజన పథకాన్ని సద్వినియోగం చేసుకుని తమ అమ్మాయిల ఉజ్వల భవిష్యత్తుకు నాంది పలకాలని కోరారు. అనంతరం బేటి బచావో బేటిపడావో ప్రచార గోడపత్రికలను ఆవిష్కరించారు. అదనపు కలెక్టర్ రెవెన్యూ జి. వెంకటేశ్వర్లు, అదనపు కలక్టర్ లోకల్ బాడీస్ ఇన్చార్జి యాదయ్య, ఆర్డీఓ సుబ్రమణ్యం, డిఎస్పీ కే. ఉమామహేశ్వర రావు, జిల్లా సంక్షేమ అధికారి సుధారాణి, డి.సి.పి.ఒయం. రాంబాబు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## ఆధార్ అప్‌డేట్ తప్పనిసరి

(మొదటిపేజీ తరువాయి)

చేయించేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలని విద్యా శాఖ అధికారులను ఆదేశించారు. తద్వారా భవిష్యత్తులో జేఈఈ,నీట్ వంటి పరీక్షలు రాసే సమయంలో విద్యార్థులకు ఇబ్బందులు తలెత్తవని సూచించారు.ఆధార్ నమోదు, అప్‌డేట్ కోసం మెగా క్యాంపులు నిర్వహించాలని సూచించారు.ఈ నవీకరణ ప్రక్రియకు సంబంధించి ఆధార్ సేవా కేంద్రాలకు తగిన చర్యలు తీసుకోవాలని ఈ డిస్ట్రిక్ మేనేజర్ ఆదేశించారు. ఈ సమావేశంలో ఆర్డీఓ శ్రీనివాస రావు, ప్రాజెక్టు మేనేజర్ నరేష్, ఈ.డీఎం శివ, డీఎంహెచ్ఓ సిద్ధప్ప,లీడ్ బ్యాంకు మేనేజర్ అయ్యప్ప రెడ్డి,డీడబ్ల్యుఓ సునంద,మున్సిపల్ కమిషనర్లు, మీసేవ ఆపరేటర్లు,తదితరులు పాల్గొన్నారు.

## గోశాలకు గోవుల తరలింపు




**చిన్నచింతకుంట, మేజర్ న్యూస్** ,పేదల తిరుపతిగా పేరుగాంచిన శ్రీ కురుమూర్తి స్వామిని దర్శించుకున్న అనంతరం భక్తులు స్వామి వారికి కానుకల రూపేనా కూడెదూడలను సమర్పించడం ఆనవాయితీ, భక్తులు సమర్పించిన కోడెదూడలను హన్వాడ మండలం చిన్నదర్పల్లి లోని శ్రీలక్ష్మి గోశాలకు నాలుగు గోవులను తరలించారు.ఈ కార్యక్రమంలో పాలకమండలి సభ్యులు బాదం వెంకటేశ్వర్లు, భక్తులు బాలరాజు, అర్చకులు శ్రీనివాసులు, గోవుల కాపరి నాగరాజు, ఆలయ సిబ్బంది ఉన్నారు.

## ఎస్సై, రామ్ లాల్ నాయక్‌ను సన్మానించిన కాంగ్రెస్ నాయకులు,



**చిన్న చింతకుంట మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని పోలీసు స్టేషన్‌లో నూతనఎస్ఐగా పదవి బాధ్యతలు చేపట్టిన రామ్‌లాల్ నాయక్‌ను సోమవారం కురుమూర్తి దేవస్థానం కమిటీ సభ్యులు నాగరాజు వడ్డేమన్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అమరేష్ చిన్నచింతకుంట గ్రామ కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి జి.ప్రతాప్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎస్ శేఖర్ అసెంబ్లీ సెక్రెటరీ ఎస్.కృపాకర్ లు శాలువాతో ఘనంగా సన్మానించడం జరిగింది

# స్థానిక సంస్థల ఎన్నికల బాధ్యతలను పకడ్బందీగా నిర్వహించిన సంచిత్ గంగ్వార్

### - జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి - నారాయణపేట జిల్లాకు బదిలీ అయిన గన్వార్‌కు ఐడిఓసిలో ఘన సన్మానం



**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** వనపర్తి జిల్లాలో సంచిత్ గంగ్వార్ అదనపు కలక్టర్ స్థానిక సంస్థల బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తించారని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ప్రశంసించారు. 16 డిసెంబర్, 2023 నుండి అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ గా బాధ్యతలు నిర్వర్తించిన సంచిత్ గంగ్వార్ ఈ నెల 21న అదనపు కలక్టర్ గా నారాయణపేటకు బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా సోమవారం ఉదయం వనపర్తి ఐ .డి. ఒ.సి సమావేశ మందిరంలో సంచిత్ గంగ్వార్ కు ఘనంగా వీడ్కోలు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలక్టర్ ఆదర్శ్ సురభి మాట్లాడుతూ ఎన్నికల నిర్వహణలో గాని స్థానిక సంస్థల నిర్వహణలో గాని చాలా బాగా పనిచేశారని కొనియాడారు. జిల్లా కలెక్టర్ తరఫున, రెవెన్యూ, జిల్లా అధికారులు, మండల అధికారుల తరఫున సంచిత్ కు శాలువాలు, పూల మొక్కలతో ఘనంగా సన్మానం చేసారు. బదిలీ పై వెళుతున్న సంచిత్ గంగ్వార్ మాట్లాడుతూ పోస్టింగ్ తీసుకున్నాక మొదటగా వనపర్తి జిల్లాలో విధులు నిర్వహించడం జరిగిందని, చాలా విషయాలు నేర్చుకోవడం జరిగిందన్నారు. అధికారులు అందరూ బాగా పనిచేసి సహకరించడం వల్ల సమర్థవంతంగా పనిచేయడం జరిగిందని తెలిపారు.

## విద్యార్థుల చదువులను ఆటంకం కలిపిస్తున్న ప్రిన్సిపల్‌ను సస్పెండ్ చేయాలని ప్రజావాణిలో పిర్యాదు చేసిన బంజారా గిరిజన విద్యార్థి సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు శివ నాయక్



**వనపర్తి రాజీవ్ చౌక్ మేజర్ న్యూస్ :** రాజాపేట దగ్గర ఉన్న ట్రైబల్ వెల్ఫేర్ హాస్టల్‌లోనే విద్యార్థులతో మరుగుదొడ్లు శుభ్రం చేపిస్తున్న ప్రిన్సిపల్ స్కావెంజర్లను తన సొంత పని కోసం వినియోగించుకుంటున్న ప్రిన్సిపాల్ తిరుపతయ్య గౌడ్ విద్యార్థుల చదువులను ఆటంకం కనిపిస్తున్న ప్రిన్సిపల్ పై చర్యలు తీసుకోవాలని వనపర్తి జిల్లా కలెక్టర్ గారిని కోరిన బంజారా గిరిజన విద్యార్థి సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు శివనాయక్ వారు మాట్లాడుతూ విద్యార్థులకు సరైనటువంటి ప్రభుత్వం ప్రకటించిన మెనూ ప్రకారంగా మెనూ పాటించకుండా నీళ్ల చారు పోస్తున్న ప్రిన్సిపాల్ సిబ్బందిపై చర్యలు తీసుకోవాలి హాస్పిటల్ సమస్యలు వస్తే ఆటోలో తీసుకుపోవడానికి కూడా విద్యార్థుల దగ్గర డబ్బులు డిమాండ్ చేస్తున్నారు విద్యార్థులు డబ్బులు ఇవ్వకపోతే హాస్పిటలకు తీసుకెళ్లని ప్రిన్సిపల్ విద్యార్థులతో ఇష్ట రాజ్యాంగ వివరిస్తున్న నెలనెలకు జీతాలు వస్తే చాలు విద్యార్థులతో నాకు సంబంధం అనేసి ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్న ప్రిన్సిపాల్ ను వెంటనే సస్పెండ్ చేయాలని కలెక్టర్‌ని కోరిన బంజారా గిరిజన విద్యార్థి సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు శివ నాయక్ మహేష్ నాయక్ మోహన్ నాయక్ చింటూ నాయక్ కృష్ణా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా శివపార్వతుల కళ్యాణం



**కోస్గి మేజర్ న్యూస్:** మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా శివపార్వతుల కళ్యాణ మహోత్సవ కార్యక్రమం అంగరంగ వైభవంగా కొనసాగింది. సోమవారం పట్టణంలోని తిమ్మన బావి శివాంజనేయ దేవాలయంలో స్వామివారి కళ్యాణ మహోత్సవం వైభవంగా నిర్వహించారు. పూజారులు రుద్రాక్షల మరలింగస్వామి ఆధ్వర్యంలో కొనసాగిన పూజా కార్యక్రమాలలో స్థానిక వీరభద్రేశ్వర స్వామి దేవాలయం నుండి శివపార్వతుల కళ్యాణ విగ్రహాలను ఊరేగింపుగా కళ్యాణ మండపానికి తీసుకువచ్చారు. అనంతరం గణపతి పూజ, గౌరీ పూజ, పుణ్యాహ వాచనం, ఉత్సాహ విగ్రహాలకు అభిషేకం తదితర ప్రమాద అనంతరం స్వామివార్లకు కళ్యాణ మహోత్సవాన్ని నిర్వహించారు. సందర్భంగా దంపతులు తెలుగు నరేష్, రామ్ నర్సమ్మ, కోడి గంటి రాఘవేందర్, సంగీత దంపతులు శివపార్వతుల కళ్యాణ మహోత్సవాన్ని నిర్వహించారు. అనంతరం అర్చకులు అమర్ లింగస్వామి మహాశివరాత్రి విశిష్టతను, శివపార్వతుల కళ్యాణ ఘట్టాలను శివ భక్తులకు వివరించి కళ్యాణ మహోత్సవాన్ని పూర్తి చేశారు. అనంతరం తెలుగు నరేష్ దంపతులు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా శివ స్వాములు, గ్రామ పెద్దలు, మున్నూరు కాపు యువజన సంఘం సభ్యులు, తిమ్మన బావి శివాంజనేయ ఆశ్రమ శివ స్వాములు పాల్గొన్నారు..

## ఘనంగా చివరి రోజు ఐజ తిక్కవీరేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు

### - సీనియర్ విభాగం వృషభ రాజుల బండలాగుడు పోటీలు ప్రారంభించిన టీపిసిసి రాష్ట్ర అధికార ప్రతినిధి మాస్టర్ షెక్షావలి ఆచారి



**ఐజ మేజర్ న్యూస్ :** అయిజ పట్టణంలోని శ్రీశ్రీశ్రీ తిక్కవీరేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా సోమవారం రోజు గ్రామీణ క్రీడలను ప్రోత్సహించాలనే ఉద్దేశ్యంతో జాతీయ స్థాయి సీనియర్ విభాగం వృషభ రాజ్ ల పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో వివిధ రాష్ట్రాల నుండి దాదాపు 11 జతల ఎద్దులు పోటీలో పాల్గొన్నాయి. ఈ ఎద్దుల పోటిలను టీపిసిసి రాష్ట్ర అధికార ప్రతినిధి మాస్టర్ షెక్షావలి ఆచారి , అయిజ చీనికాయల వ్యాపారులు (ముదిరాజులు), కోరి అశోక్, రైస్ మిల్ తేజ, అయిజ మాజి సర్పంచ్ మీసల కృష్ణయ్య, మున్సిపల్ మాజి చైర్మన్ చిన్న దేవన్న, అయిజ పట్టణ కాంగ్రేస్ అధ్యక్షుడు మాస్టర్ మధుకుమార్, రైతు సంఘం అధ్యక్షుడు మేకల నాగిరెడ్డి చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజి కౌన్సిలర్ తెలుగు అంజనేయులు, మాజి కౌన్సిలర్ బోయ లక్ష్మన్న, తెలుగు గోవిందు, నల్లన్న, ఆలయ కమిటి సభ్యులు,పట్టణ, మండల ప్రజలు పాల్గోన్నారు.

# ఇరుముడిలతో శ్రీశైలం కు బయలుదేరిన శివ స్వాములు



**అమరచింత, మేజర్ న్యూస్:** శివమలాధారణ ధరించిన శివ స్వాములు సోమవారం అమరచింత మండల కేంద్రం నుంచి శ్రీశైల శ్రీ భ్రమరాంబిక స్వామి సన్నిధికి బయలుదేరి వెళ్లారు. అమరచింత పట్టణంలోని శ్రీ భక్త మార్కం డేయ ఆలయంలో శివ స్వాములు ఆరోజు మధ్యాహ్నం 12 గంటల నుంచి సాయంత్రం నాలుగు గంటల దాకా శివ స్వాములు ఇరుముడులు కట్టుకొని ప్రత్యేక పూజలను చేశారు. గత 41 రోజులుగా శివమాలలు ధరించి శివ స్వాములు నియమ నిష్టలతో ఉండి ఉపవాస దీక్షలు చేపట్టారు. మహాశివరాత్రి మహోత్సవంను పురస్కరించుకుని స్వాములు శివనామస్మరణ ముతో గురుస్వాములు శివ స్వాములు క్యామ కుమార్, వేద విష్ణు ల ఆధ్వర్యంలో శివ స్వాములకు ఇరుముడులను కట్టారు. అనంతరం శివ స్వాములు భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆరోజు సాయంత్రం ఏడు గంటలకు ఇరుముడులు కట్టుకొని శివ స్వాములు పట్టణంలోని ప్రధాన రహదారు వెంబడి శ్రీశైలం కు బయలుదేరేందుకు ఊరేగింపు చేశారు. శ్రీ భక్త మార్కండేయ ఆలయం నుంచి శివ స్వాములు కొత్త బస్టాండ్ వరకు శివనామస్మరణంతో ఊరేగింపు చేస్తూ శ్రీశైలం కు బయలుదేరి వెళ్లారు. శివ స్వాములు పారుపల్లి శ్రీనివాసులు, జన్ను పాండు, తిరుమల రాము, శంకర్, మత్క మల్లికార్జున్, ఓం పల్లి నాగరాజు, గట్టు భీమరాజు, తోకలి రవి, గుంతల రవి, కావలి రాము, జలంధర్, చాకలి సూరి తదితరులు శ్రీశైలం కు బయలుదేరి వెళ్లారు.

## ప్రజల ఆరోగ్యంతో చెలగాటమాడుతున్న టిఫిన్ సెంటర్లు

### - అర్హతలు,అధికారిక అనుమతులు ఉండవు



**రాజాపూర్ మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని పలు టిఫిన్ సెంటర్లు,ఫాస్ట్ ఫుడ్ సెంటర్లు, బిర్యానీ పాయింట్, బేకరీలు,స్నాక్స్ సెంటర్లు,ఓ టిఫిన్ సెంటర్ లో నూనే ను వాడిన తర్వాత వేరే నూనె వాడాల్సి వస్తుంది,వాడిన నూనె పదే పదే వాడి, ప్రజల ఆరోగ్యంతో చెలగాటమాడుతున్న హొటల్ యజమానులు. ఇష్ట రాజ్యాంగ ప్రధాన రహదారి ప్రక్కన మినీ హొటల్ లు దర్శనమిస్తున్నాయి. ప్రజలకు గుండెపోటు, క్యాన్సర్, రోగ నిరోధక శక్తి తగ్గిపోవడం తదితర రోగాలకు కారణం అని నిపుణులు హెచ్చరిస్తున్నారు.ఫుడ్ సేఫ్టీ అధికారులు స్పందించి కఠినమైన చర్యలు తీసుకోనివ్వగలరని స్థానికులు తెలిపారు.

## అడ్డాకుల నూతన తహసీల్దార్‌ను సన్మానించిన మండల బీఆర్ఎస్ నాయకులు



**అడ్డాకుల, మేజర్ న్యూస్:** ఇటీవల అడ్డాకుల మండల నూతన తహసీల్దార్ గా బాధ్యతలు చేపట్టిన శేఖర్ ను సోమవారం తహసీల్దార్ కార్యాలయంలో మండల బీఆర్ఎస్ పార్టీ నాయకులు సన్మానించి అభినందనలు తెలిపారు. అదేవిధంగా దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి కూతురు వివాహ ఆహ్వాన పత్రికను అందజేసి వివాహానికి రావాలని ఆహ్వానించారు. కార్యక్రమంలో అడ్డాకుల మండల సింగిల్ విండో చైర్మన్ మద్దూరి జితేందర్ రెడ్డి, అడ్డాకుల మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు టి. శ్రీనివాస్ రెడ్డి, మండల మాజీ కోఆప్షన్ ఖాజా గోరి, మాజీ సర్పంచ్ గోద జయన్న గౌడ్, కందూర్ శ్రీ రామలింగేశ్వర స్వామి దేవస్థానం కమిటీ మాజీ చైర్మన్ రమేష్ గౌడ్, బారాస సీనియర్ నాయకులు బి. దేవేందర్ రెడ్డి , సింగిల్ విండో డైరెక్టర్ కావలి కృష్ణయ్య, వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## కేజీబీవీ సిఆర్‌టీ మంజుల, కీర్తిలను సస్పెండ్ చేయాలి :ఎస్ఐఎఫ్ డిమాండ్



**మహబూబ్‌నగర్ మేజర్‌న్యూస్:** మహబూబ్‌నగర్, రాజాపూర్ మండల కేంద్రంలో ఉన్న కేజీబీవి పాఠశాలలో పనిచేస్తున్న సిఆర్టి మంజుల, కీర్తి టీచర్లనును తక్షణమే సస్పెండ్ చేయాలని ఎస్ఎఫ్ఐ నాయకులు ప్రజావాణిలో సోమవారం జిల్లా కలెక్టర్‌కి ఫిర్యాదు చేశారు. ఈసందర్భంగా జిల్లాకార్యదర్శి ప్రశాంత్ మాట్లాడుతూ, విద్యార్థులను కులం పేరుతో (చాకలి దాన) (మాదిగ దాన) ఇంటికాడ అన్నం లేక వచ్చారు మీరు అని ఇష్టం వచ్చినట్టు బూతులు మాట్లాడుతున్నారు. విద్యార్థుల దగ్గర డబ్బులు వసూలు కూడా చేశారు. ఎంఈఓ కి సమాచారం ఇచ్చిన పట్టించుకోవడంలేదని విద్యార్థులు అంటున్నారు. కేజీబీవీ పాఠశాలలో మేము చదువుకోమని చాలామంది విద్యార్థులు ఇంటి బాట పడుతున్నారు. కులం పేరుతో విద్యార్థులను తిట్టిన మంజుల, కీర్తి మేడాన్ని, సస్పెండ్ చేయాలని వారి డిమాండ్ చేస్తున్నారు . సిఆర్టి మంజులను మిడ్జిల్ కేజీబీవీకి ట్రాన్స్ఫర్ చేయడం సరైనది కాదని విద్యార్థి సంఘాలు అంటున్నాయి. విద్యార్థులు చెప్పిన మాటలు, అధికారులు పట్టించుకోకుండా ఉపాధ్యాయురాలు మంజుల తొత్తుగా పలుకుతున్నారని వారు అన్నారు. మిడ్జిల్ కేజీబీవీ కృష్ణవేణి అనుమతులు లేకుండా రాజపూర్ పోవాలని. అధికారులు వత్తిడి తీసుకొస్తున్నారు. రాజపూర్ సిఆర్టి మంజుల, కీర్తిలను వెంటనే సస్పెండ్ చేయాలని కలక్టర్ కు పిర్యాదు చేశారు. మిగతా టీచర్లను యధావిధిగా కొనసాగించాలన్నారు.

## ఇసుక ట్రాక్టర్ పట్టివేత

**నవాబుపేట్ మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని కారుకొండ గ్రామ శివారులో సోమవారం తెల్లవారుజామున, ఇసుక ట్రాక్టర్ ను పట్టుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ విక్రమ్ తెలిపారు.జడ్చర్ల మండల పరిధిలోని కిష్టారం గ్రామానికి చెందిన బండ యాదయ్య ఫిల్టర్ ఇసుకను ట్రాక్టర్ లో అక్రమంగా తరలిస్తుండగా పట్టుకొని ట్రాక్టర్ యజమానిపై కేసు నమోదు చేశామని,ఎవరైనా అనుమతులు లేకుండా ఫిల్టర్ ఇసుకను తయారుచేసి విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని ఎస్ఐ విక్రమ్ హెచ్చరించారు.

## పర్యావరణ పరిరక్షణ మన అందరి బాధ్యత : మండల విద్యాధికారి పి, మురళి కృష్ణ





**చిన్నచింతకుంట,మేజర్‌న్యూస్ ,** తెలంగాణ జాతీయ గ్రీన్ కార్ప్స్ వారి నిర్వహణలో పాఠశాలలో పర్యావరణ పరిరక్షణ విద్య అమలు చేయబడుచున్నదని మండల విద్యాధికారి పి మురళీకృష్ణ తెలిపారు జాతీయ గ్రీన్ కార్ప్స్ యన్,జి,సి, తెలంగాణ జాతీయ గ్రీన్ కార్ప్స్ వారి నిర్వహణలోపాఠశాలలో పర్యావరణ పరిరక్షణ విద్య అమలు చేయబడుచున్నది. అందులో భాగంగా మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత ముపాఠశాల లాల్ కోట యన్, జి ,సి,కార్యక్రమంనకు ఎన్నుకోబడినది. ఈ పర్యావరణ విద్యా కార్యక్రమంలో భాగంగా సోమ వారం లాల్ కోట పాఠశాల విద్యార్థులచే పర్యావరణ పరిరక్షణ నినాదాలతో ప్లే కార్డ్స్ తో గ్రామ ప్రజలకు అవగాహన కలిగించుటకు ర్యాలీ నిర్వహించబడింది అనంతరము పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన సమావేశంలో మండల విద్యాధికారి గజిటెడ్ ప్రధానోపాధ్యాయులు పి. మురళీకృష్ణ పర్యావరణ పరిరక్షణ పాఠశాల పచ్చదనం పరిశుభ్రత , ఆవశ్యకత ను విద్యార్థులు పాఠశాల స్థాయి నుండి బాధ్యతగా ఉండాలని2001 నుండి యన్, జి ,సి,కార్యక్రమాలు పాఠశాలలో అమలు చేస్తున్నారని మన పాఠశాల ఎన్నిక కావడం మరింత బాధ్యతను పెంచిందని పాఠశాలలో పచ్చదనాన్ని న్యూట్రి గార్డెన్ ని పెంచిన విద్యార్థులను ఉపాధ్యాయులను అభినందించారు. ఎన్విరాన్మెంటల్ డే సందర్భంగా పర్యావరణ విద్యలో భాగంగా నిర్వహించిన ఉపన్యాస చిత్రలేఖన పోటీలలో ఉత్తమంగా నిలిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. పర్యావరణ కార్యక్రమాలలో ఉత్తమ ప్రదర్శన చేసిన విద్యార్థులకు నగదు బహుమతి అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఎన్జిసి ఇన్చార్జ్ ఉపాధ్యాయులు శివకుమార్ గంగయ్య ,రాజశేఖర్, శ్రీనివాసులు, రాఘవేందర్ సుజాతమ్మ, జయలక్ష్మి సుమన పాల్గొన్నారు. గ్రామ పరిశుభ్రతకు మరియు పాఠశాల పరిశుభ్రతకు సహకరిస్తున్న గ్రామ పారిశుద్ధ్య కార్మికులను కూడా మండల విద్యాధికారి మురళి కృష్ణ అభినందించి సన్మానించడం జరిగింది. పాఠశాలలో మొక్కల పెంపుదలకు మరియు పరిశుభ్రంగా వస్తున్న విద్యార్థులకు గ్రీన్ స్టార్స్ మరియు ఉత్తమ విద్యార్థులకు పింక్ స్టార్స్ ఇవ్వడం జరిగింది

## మహిళలు స్వయం ఉపాధి ద్వారా ఆర్థికంగా అభివృద్ధి చెందాలి

### - ఎంబ్రాయిడరీ శిక్షణ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి
### - మాతృభూమి స్వచ్ఛంద సంస్థ ఫౌండర్ ప్యారసాని మంజుల




**లింగాల, మేజర్ న్యూస్:** మహిళలు స్వయం ఉపాధి ద్వారా ఆర్థికంగా అభివృద్ధి చెందాలని మాతృభూమి స్వచ్ఛంద సంస్థ ఫౌండర్ ప్యారసాని మంజుల అన్నారు. సోమవారం మండల కేంద్రమైన లింగాలలో మాతృభూమి స్వచ్ఛంద సంస్థ ద్వారా కొనసాగుతున్న ఎంబ్రాయిడరీ శిక్షణ కేంద్రం ను పరిశీలించి తగు సూచనలు చేశారు. మాతృభూమి సంస్థ చేపట్టిన కార్యక్రమాలతో కూడిన 2025 క్యాలెండర్ విడుదల చేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలు ఆర్థిక స్వలాంభణ సాధించడానికి చేయూతనిస్తూ తమ సంస్థ కృషి చేస్తున్నదని అన్నారు.అందులో భాగంగానే మారుమూల గిరిజన ప్రాంతమైన లింగాలలో ఇటీవలనే ఎంబ్రాయిడరీ శిక్షణ కేంద్రాన్ని ఏర్పాటు చేశామని మహిళలందరూ సద్వినియోగపర్చుకోవాలని అన్నారు .గ్రామాలలోని, మహిళలు యువతులు చదువు నిలిపేసిన తర్వాత ఖాళీగా ఉండకుండా స్వయం ఉపాధిలో శిక్షణ పొందలని సూచించారు. ఈ రోజుల్లో ఫ్యాషన్ డిజైన్ల వాడకం డిమాండ్ పెరిగిందని అందుకోసం మాతృభూమి సంస్థ ద్వారా ఎంబ్రాయిడరీ శిక్షణ కేంద్రాన్ని నిర్వహిస్తున్నామని వెల్లడించారు. ఈ శిక్షణలో మెలుకువలు నేర్చుకొని సొంతంగా మహిళలు ఉపాధి పొందుతూ లాభాలు గడించవచ్చునని తెలిపారు.ఎంతో విలువైన ఖరీదైనటువంటి 45 రోజుల పాటు కొనసాగే ఈ శిక్షణను అందరూ ఉపయోగించు కోవాలని కేవలం 30 మందికి మాత్రమే అవకాశం ఉంటుందని కోరారు ఈ కార్యక్రమంలో ట్రైనర్ చాపల అనిత మహిళలు పాల్గొన్నారు

## ప్రైవేటు కార్పొరేటు విద్యాసంస్థలల్లో ఫీజుల దోపిడి అరికట్టాలి

### - పిడిఎస్‌యు రాష్ట్ర ఉపాధ్యక్షుడు బి. భాస్కర్




**మహబూబ్‌నగర్‌మేజర్‌న్యూస్:** తెలంగాణ రాష్ట్రంలోని ప్రైవేటు కార్పొరేట్ విద్యాసంస్థల లో ఫీజుల దోపిడి అరికట్టాలని అక్రమ అడ్మిషన్లను అడ్డుకోవాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థుల ఐక్యత(పి డి ఎస్ యు ) ఆధ్వర్యంలోలో మహబూబ్నగర్ జిల్లా విద్యాశాఖ అధికారి ఏడీ అనురాధకు సోమవారం వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా సంఘం నాయకులు రాష్ట్ర ఉపాధ్యక్షులు బి భాస్కర్, జిల్లా అధ్యక్షులు మారుతీ జిల్లా ప్రధాన కార్యదర్శి సీతారామ్ లు మాట్లాడుతూ ,రాష్ట్రవ్యాప్తంగా విద్యా పూర్తిగా వ్యాపారమయమైంది. గల్లి గల్లికి మోడల్ స్కూల్స్,ఈ టెక్నో , ఫౌండేషన్ ,ఈ–టెక్నో, డిజీ, మెడిసిన్,ఐఐటి ఫౌండేషన్, సివిల్స్ లాంటి తోక పేర్లు తగిలించుకొని యదేచ్ఛగా లక్షల్లో ఫీజులు వసూళ్లకు పాల్పడుతుంటే సంబంధిత విద్యాశాఖ అధికారులు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోకుండా నిర్లక్ష్యం వహిస్తున్నాయి. ఒకే పాఠశాల పేరుతో సబ్ క్యాంపస్ లను కనీస వసతులు లేకుండానే పాఠశాలలను ప్రారంభిస్తున్నారు. ఉపాధ్యాయ అర్హత లు లేకుండానే టీచర్లుగా నియమించుకుంటున్నారు. రేకుల షెడ్ల నుండి మొదలుకొని, అప్ స్టేర్ బిల్డింగ్ లలో తరగతి గదులను నిర్వహిస్తున్నారు. ఈ రెండు విద్యా నియమాలకు విరుద్ధమైనవి. విద్యార్థులకు ప్రమాదకరమైనవి. విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా త్రాగడానికి నీరు, వాష్ రూమ్స్, తరగతి గదులలో ఫ్యాన్లు, వెలుతురు లేకుండానే చీకటి గదుల్లో వేలాది మంది విద్యార్థులను విద్యాసంస్థల యాజమాన్యాలు తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారు. విద్యార్థులకు కల్పించాల్సిన సౌకర్యాల పట్ల నిర్లక్ష్యాన్ని వహిస్తూ నాసీ రకమైన విద్యని అందిస్తూ వేలల్లో , లక్షల్లో ఫీజులను విపరీతంగా దండుకుంటున్నారు. మరోపక్క విద్యా సంవత్సరం ముగించక ముందే పాఠశాలు, ఇంటర్మీడియట్ కళాశాలలు చట్ట విరుద్ధంగా కరపత్రాలు, బ్యానర్లు, యాడ్స్‌తో ప్రచారం చేస్తూ టీచర్స్ ని, కొంతమంది పిఆర్ఓలను ఏర్పాటు చేసుకొని అడ్మిషన్ క్యాంపియన్ చేయాలంటూ పంపిస్తున్నారు. దీనిని పి డి యస్ యూ విద్యార్థి సంఘంగా తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాం. తక్షణమే విద్యాశాఖ అధికారులు,పేరెంట్స్ ప్రమేయంతో ఫీజులు నిర్దేశించాలని, ప్రతి ప్రైవేట్,కార్పొరేట్ పాటశాలల్లో పేరెంట్స్ కమిటీ లు నియమించాలని, ముందస్తు అడ్మిషన్లకు పాల్పడుతున్న పాఠశాల కళాశాలలపై చర్యలు తీసుకోవాలని పి డి యస్ యూ గా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పి డి ఎస్ యూ నాయకులు చంద్రశేఖర్, ప్రదీప్, శివకుమార్ లు పాల్గొన్నారు.

## పంచాయతీ కార్యదర్శుల మండల నూతన కమిటీ ఎన్నిక, మండల అధ్యక్షులుగా ఎస్, మహేష్




**చిన్నచింతకుంట, మేజర్ న్యూస్,** చిన్న చింతకుంట మండల ప్రజా పరిషత్ కార్యాలయం గ్రామపంచాయతీ కార్యదర్శుల నూతన మండల కమిటీని సోమవారం మండల కేంద్రంలో ముఖ్య అతిథిగా ఎంపీడీవో సుధాకర్ రెడ్డి ఎన్నికల అధికారి, ఎం పి ఓ, పి, అనిల్ కుమార్, సమక్షంలో నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది, మండల అధ్యక్షులుగా ఎస్, మహేష్ , ఉంద్యాల గ్రామ పంచాయతీ కార్యదర్శి ఉపాధ్యక్షులుగా ఎన్, రాజు, లాల్ కోట గ్రామ పంచాయతీ కార్యదర్శి ప్రధాన కార్యదర్శిగా యన్, నవీన్ కుమార్ రెడ్డి దమగ్నాపూర్ గ్రామపంచాయతీ కార్యదర్శి కోశాధికారిగా పి ,జ్యోతి, వడ్డేమాన్ గ్రామపంచాయతీ కార్యదర్శి మీడియా ఆర్గనైజర్‌గా పి, మధుసూదన్ రెడ్డి గోప్య నాయక్ తండ గ్రామ పంచాయతీ కార్యదర్శి సలహాదారులుగా సుష్మ, కె, సంతోష్ రావు, జోగి నరసింహులు, విష్ణు, కే జ్యోతి, చెన్నకేశవులు, కురుమన్న, సత్యవతి, అన్వేష, సాదాత్ అలీ,ని చిన్న చింతకుంట మండలం, పంచాయతీ కార్యదర్శుల నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఎన్నికల అధికారి ఎంపిఓ అనిల్ కుమార్ తెలిపారు

## జోరుగా కొనసాగుతున్న వెల్టూర్ గ్రామంలో శ్రీ రేణుకా ఎల్లమ్మ తల్లి బ్రహ్మోత్సవాలు



**అచ్చంపేట మేజర్ న్యూస్ :** అచ్చంపేట నియోజకవర్గం ఉప్పునుంతల మండల పరిధిలోని వెల్టూర్ గ్రామంలో ఈనెల 21నుండి ప్రారంభమైన శ్రీ రేణుకా ఎల్లమ్మ తల్లి బ్రహ్మోత్సవాలు సోమవారం నాటికి వైభవంగా కొనసాగుతున్నాయి. రేణుకా ఎల్లమ్మ తల్లిని దండోరా డప్పుల మధ్యన, బైండ్ల వారి పూజరులతో గంగా స్నానం చేయించారు.అమ్మవారిని ప్రత్యేక పూజలతో పూజించి కొలుస్తున్నారు.ఏడు రోజులుగా కొనసాగే పండుగ సోమవారం నాటికి గంగా స్నానానికి తీసుకెళ్ళారు. ఈనెల 25-02-2025 నాడు శ్రీ రేణుకా ఎల్లమ్మ తల్లి కళ్యాణం జరుగుతుందని గ్రామ జాతర నిర్వాహకులు తెలియజేశారు. ఈ బ్రహ్మోత్సవాలకు ముఖ్య అతిథిగా అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ హాజరు కానున్నట్లు ఆలయ కమిటీ నిర్వాహకులు నర్సయ్య, గుద్దటి బాలరాజు, దుర్గయ్య, నిరంజన్ లక్ష్మయ్య , ఉప్పరి బాలరాజు మల్లేష్, శ్రీను తదితరులు ఉన్నారు.

## క్రీడల్లో గెలుపు ఓటములను సమానంగా స్వీకరించాలి

### - ముఖ్యఅతిథిగా గట్టు మాజీ ఎంపీపీ జె.విజయ్ కుమార్



**ధరూర్ మేజర్ న్యూస్ :** గద్వాల నియోజకవర్గం గట్టు మండలం చాగదోన గ్రామంలో శ్రీశ్రీశ్రీ రేణుక ఎల్లమ్మ జాతర సందర్భంగా నిర్వహించిన కబడ్డీ టోర్నమెంట్ కు ముఖ్యఅతిథిగా హాజరై,ప్రారంభించారు కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీలు బుడ్డప్ప సునందు నాయకులు బాబు తిరుమల గౌడ్ మహేశ్వర్ గౌడ్ గురన్న శేషాద్రి నాగరాజు వీరేష్ లక్ష్మణ్ కార్యకర్తలు,యూత్ సభ్యులు మరియు క్రీడాకారులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## తోటపల్లిలో ఘనంగా మహా పడిపూజ కార్యక్రమం



**కల్వకుర్తి మేజర్ న్యూస్** తోటపల్లి గ్రామంలో సోమవారం గురు స్వామి మట్ట నరేష్ గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా మహా పడిపూజ కార్యక్రమం నిర్వహించారు. పెద్దసంఖ్యలో శివస్వాములు, భక్తులు హాజరయ్యారు, అన్నప్రసాద కార్యక్రమం నిర్వహించారు, 40 రోజులు శివ దీక్ష చేసి మహా పడిపూజ కార్యక్రమం నిర్వహించి ఇరుముడి కట్టుకొని శ్రీశైలం బయలుదేరినట్లు గురుస్వామి నరేష్ గౌడ్ తెలిపారు, ఈ కార్యక్రమంలో మంద రాజిరెడ్డి, శివకుమార్ గౌడ్, కంపెనీల శ్రీను, మల్లేష్, కే, భాస్కర్, రమేష్, బాలకృష్ణ, చరణ్, శివరాజ్, సాయి గౌడ్ తదితర శివ స్వాములు, భక్తులు తదితరులు ఉన్నారు.

## దేవరకద్ర తపోవన్ పాఠశాలలో వార్షికోత్సవ వేడుకలు

**దేవరకద్ర మేజర్ న్యూస్ :** దేవరకద్ర మండలంలోని తప్పవన్ పాఠశాలలో ఆదివారం నైట్ కు జరిగిన. పాఠశాల వార్షికోత్సవ వేడుకలు సందర్భంగా. ప్రధాన వక్తగా పాల్గొన్న ఆర్ ఎస్ ఎస్ పాలమూరు విభాగ్ ధర్మ జాగరణ ప్రముఖ్ మాలే లక్ష్మీకాంత్ మాట్లాడుతూ మీ పిల్లలకు నచ్చిన వస్తువులు ఇవ్వకుంటే కాసేపు ఏడుస్తారు కానీ సంస్కారం అందించకుంటే జీవితాంతం వాళ్లు బాధపడతారు. కావున నేటి తరం విద్యార్థులకు ప్రస్తుత సమాజ పరిస్థితులలో చదువుతో పాటు సంస్కారం అందించాల్సిన భాధ్యత ఉపాధ్యాయులతో పాటు తల్లిదండ్రులందరి పైన ఉంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ వర్కుటి .నిరంజన్ రెడ్డి తో పాటు, ట్రస్మా స్టేట్ సెక్రటరీ కొండా శ్రీనివాస్ రెడ్డి, దేవరకద్ర పిఏసిఎస్. ఛైర్మెన్ నరేందర్. రెడ్డి, పాఠశాల డైరెక్టర్స్ గోవర్ధన్ ఆచారి, రమేష్ చారి, రంగనాయకులు తో పాటు వివిధ పాఠశాలల కరస్పాండెంట్లు పాల్గొన్నారు.

# విద్యా ప్రయాణ మార్గనిర్దేశానికి పదోతరగతి దోహద పడుతుంది

### - సమాచార హక్కు చట్టం రక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు కిషన్ నాయక్

### - పదో తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు పెన్నులు పంపిణీ



**లింగాల, మేజర్‌న్యూస్:** పదవ తరగతిలో విద్యా లక్ష్యాలు అనేవి మీ విద్యా ప్రయాణానికి మార్గనిర్దేశం చేయడానికి దోహదపడతాయని సమాచార హక్కు చట్టం రక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు కుర్ర కిషన్ నాయక్ అన్నారు. సోమవారం మండల కేంద్రమైన లింగాల లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు సమాచార హక్కు చట్టం రక్షణ సమితి ఆధ్వర్యంలో 107 మంది విద్యార్థులకు పరీక్ష ప్యాడ్ పెన్నులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదవ తరగతి ప్రతి విద్యార్థి దశలో మొదటి మెట్టు అని జీవిత ఉన్నత శిఖరాలకు చేరుకునేందుకు పదవ తరగతి మరింత దోహద పడుతుందని వారి అధ్యయన అలవాట్లను మెరుగుపరచడం లేదా కొత్త నైపుణ్యాలను అభివృద్ధి చేయడంలో మరింత ముందుకు తీసుకెళ్తాయని అన్నారు. విద్యార్థులు లక్ష్యాలపై దృష్టి కేంద్రీకరించి ప్రేరేపించేలా చేస్తాయని అన్నారు. విద్యా ప్రయాణంలోని సవాళ్లను పదవ తరగతి విద్య సహాయపడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి బషీర్ అహ్మద్ ,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మహమ్మద్ అజీమ్, రాష్ట్ర కార్యదర్శి పగిడి మర్రి యాదగిరి, రాష్ట్ర కోశాధికారి ఆనంద్,టీఎస్ యూటిఎఫ్ ఉప్పునుంతల మండల అధ్యక్షులు మల్లికార్జున్, లింగాల హైస్కూలు ఇన్చార్జి హెచ్ఎం కొండయ్య,సీనియర్ ఉపాధ్యాయులు వెంకటేశ్వర శర్మ, శంకరయ్య, శేఖర్, యాదవ్, రమేష్, ధరమ్ సింగ్,శివకుమార్, సురేష్, రాజా, రామచంద్రయ్య,, శ్రావణ్ కుమార్, కవితా రాణి,శశికళ, సుజాత, షమీనా, యాదమ్మ, మహేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

# సింథటిక్ కెమికల్స్ అనుమతులను రద్దు చేయాలి : రవిచంద్ర





**చిన్నచింతకుంట, మేజర్‌న్యూస్:** చిత్తనూర్ ఇథనాల్ కంపెనీకి అనుబంధంగా సింథటిక్ కెమికల్స్ కంపెనీకి ఇచ్చిన అనుమతులను వెంటనే రద్దు చేయాలని సోమవారం చిత్తనూర్ ఇథనాల్ కంపెనీ వ్యతిరేక పోరాట కమిటీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో ధర్నా చేయడం జరిగింది. ఆ ధర్నాకు ఏక్లాస్ పూర్ రైతు మండలి నాయకులు బండారి మల్లేష్ అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా తెలంగాణ పీపుల్స్ జాక్ నాయకులు రవిచంద్ర వచ్చి ధర్నాను ప్రారంభించారు ఈ సందర్భంగా వక్తలుగా రవిచంద్ర మాట్లాడుతూ చిత్తనూరు విత్తనాలు కంపెనీకి అనుబంధంగా ఏర్పాటు చేస్తున్న సింథటిక్ కెమికల్స్ అనే పరిశ్రమను ప్రజాభిప్రాయ సేకరణ జరుపకుండా ఏర్పాటు చేయడం అక్రమము ప్రజాస్వామికమని వెంటనే ఆ కంపెనీని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఏం రాఘవాచారి మాట్లాడుతూ పాలకులు గత బిఆర్ఎస్ అయిన నేటి కాంగ్రెస్ ప్రభుత్వం ఆయన మహబూబ్నగర్ జిల్లా రైతాంగం పై కక్షగట్టి ప్రవర్తిస్తున్నారని ఇక్కడి భూములు చౌకగా పరిశ్రమల పేరుతో పెట్టుబడుదారులకు ఇస్తున్నారు తప్పితే ఈ బీడు భూములకు నీళ్లు పారించడం లేదని కోయిల్ సాగర్ భీమా పాలమూరు రంగారెడ్డి నారాయణపేట కొడంగల్ లాంటి ప్రాజెక్టులను పూర్తి చేయకుండా మహబూబ్నగర్ జిల్లా ప్రజలను నిలువునా ముంచుతున్నారు. జే చక్రవర్తి మాట్లాడుతూ గతంలో ఇథనాల్ కంపెనీని రద్దు చేయాలనే పోరాటంలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు నేడు ఎమ్మెల్యేలుగా మారారు కానీ పోరాడిన రైతులేమో రౌడీలుగా ముద్ర వేయబడ్డారని ఇది ఎంతవరకు న్యాయమని ప్రశ్నించారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ఎమ్మెల్యేలు విత్తనాలు కంపెనీని రద్దు చేయడానికి పూనుకోకపోతే వారికి భవిష్యత్తు ఉండదని హెచ్చరించారు. ఎమ్మె ఖలీల్ మాట్లాడుతూ ఇత్తనాలు కంపెనీ వ్యతిరేక పోరాటం రాష్ట్ర వ్యాప్తంగా ప్రేరణ ఇచ్చిందని దీనిని ఆదర్శంగా తీసుకునే స్థంభంపల్లి, దిలావర్పూర్ ప్రజలు పోరాడి అక్కడ కంపెనీలను రద్దు చేయించే వరకు నిరంతరంగా పోరాటాన్ని కొనసాగించారని తెలియజేశారు. ఒకవేళ నేటి పాలకులు ఆ కంపెనీని రద్దు చేయకపోతే ఈ పోరాటమే వాళ్ళ మెడకు చుట్టుకుని మళ్లీ టిఆర్ఎస్ కు పట్టిన గతే వీళ్లకు పట్టేటట్లు చేస్తుందని హెచ్చరించారు అనంతరం తహసిల్దార్, కె ఎల్లన్న, కు నాయకులు వినతి పత్రం అందజేశారు . ఈ కార్యక్రమంలో పాలమూరు అధ్యయన వేదిక జిల్లా కన్వీనర్ ఎం రాఘవాచారి కుల సమాన తల నిర్మూలన పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జె చక్రవర్తి టీపీఎఫ్ జిల్లా కన్వీనర్ పి యాదగిరి కే ఎన్ పి ఎస్ జిల్లా కన్వీనర్ కొండ జిల్లా నాయకులు కే మహదేవ్ సీఎం ఎస్ నాయకురాలు శాంతమ్మ, రైతులు జయరాం రెడ్డి కే శ్రీను మున్నా సవారి రవి రెడ్డి రామచంద్రయ్య తదితరులు పాల్గొన్నారు,

# మార్చి 2,3 తేదీల్లో కెవిపిఎస్ రాష్ట్ర స్థాయి సమావేశాలు

### - మతోన్మాదానికి వ్యతిరేకంగా రాష్ట్రస్థాయి సెమినార్ - కెవిపిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టీ స్కైలాబ్ బాబు




**పాలమూరు మేజర్ న్యూస్ :** మార్చి 2,3 తేదీలలో మహబూబ్ నగర్ పట్టణంలో కేవీపీఎస్ రాష్ట్ర స్థాయి సమావేశాలు నిర్వహిస్తున్నామని కేవీపీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టీ. స్కైలాబ్ బాబు అన్నారు. సోమవారం సిఐటియూ జిల్లా కార్యాలయంలో ఏర్పాటుచేసిన కెవిపిఎస్ ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు.ఆర్ఎస్ఎస్ కనుసన్నల్లోని బిజెపి 11ఏండ్ల పాలనలో దళితుల జీవితాలు అభద్రతలోకి నెట్టబడ్డాయని ఆందోళన వ్యక్తం చేశారు. 20 శాతం ఉన్న దళితులకు కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన బడ్జెట్ లో దళితులకు కేవలం ఐదు శాతం కేటాయించడం విచారకరమని, దళితులపట్ల వివక్ష చూపడమే నని విమర్శించారు.బిజెపి పాలనలో దళితుల పట్ల 300 రెట్లు దాడులు దౌర్జన్యాల పెరిగాయని ఆవేదన వ్యక్తం చేశారు.భారత రాజ్యాంగాన్ని రద్దు చేయడం, రిజర్వేషన్లు తొలగించడం వంటి చర్యల ద్వారా అగ్రకుల ఆధిపత్య శక్తులకు అండగా నిలబడాలని బీజేపీ ప్రయత్నిస్తుందన్నారు. అట్టడుగు వర్గాలకు ద్రోహం చేసే బిజెపి విధానాలను ప్రజలంతా వ్యతిరేకించాలని కోరారు.రాజ్యాంగాన్ని రక్షించుకోవడానికి నేటితరం సిద్ధం కావాల్సిన అవసరం ఉందన్నారు. జోతిభా పూలే, అంబేద్కర్ జయంతులను పురస్కరించుకొని ఏప్రిల్ నెల మొత్తాన్ని మహనీయుల మాసంగా ప్రకటించాలని కోరారు.,అంబేద్కర్ జన జాతరలను కుల వివక్ష అంటరానితనం పై ప్రత్యక్ష ప్రతిఘటన పోరాటాలకు సిద్ధం కావటానికి మహబూబ్ నగర్ సమావేశాలు వేదిక కానున్నాయన్నారు. రాష్ట్ర కాంగ్రెస్ పాలనలో కులదురహంకార హత్యలు పెరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. సమావేశాలకు ముఖ్యఅతిథిగా మార్చి 2న కెవిపిఎస్ రాష్ట్ర అధ్యక్షులు జాన్ వెస్లీ పాల్గొని ప్రారంభిస్తారని, రాష్ట్ర నలుమూలల నుండి రాష్ట్ర కమిటీ సభ్యులు హాజరవుతారని తెలిపారు. ఈ సందర్భంగా జరిగే రాష్ట్రస్థాయి సెమినార్ లో యువకులు విద్యార్థులు విద్యావంతులు వివిధ ప్రజాసంఘాల నాయకులు మేధావులు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో కేవీపీఎస్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మాణిక్యం రాజు,ఎం కురుమయ్య నాయకులు ఎం మనోహర్,ప్రవీణ్,రమేష్, విజయ్ పాల్గొన్నారు.

## 26న శివపార్వతుల కళ్యాణం



**నారాయణ పేటటౌన్ మేజర్‌న్యూస్:** మహాశివ రాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని ఈ నెల 26న బుధవారం రోజు రాత్రి 7: 30 నిమిషాలకు పట్టణం లోని పళ్ళ బుజర్గ్ శ్రీ లక్ష్మి గణపతి ఉమామహేశ్వరదేవాలయం ప్రాంగణంలో మహా గణపతి పౌండేషన్ మరియు దీక్షిత్ కుటుంబికుల ఆధ్వర్యంలో శివ పార్వతుల కళ్యాణం ఘనంగా నిర్వహిస్తూ న్నట్లు మహా గణపతి పౌండేషన్ చెర్మన్ దిలీఫ్ కుమార్ దిక్షిత్ తెలిపారు సోమవారం దేవాలయంలో కళ్యాణానికి సంబందించిన కరపత్రం ఆవిష్కరించారు అనంతరం ఆయన మాట్లాడుతు ఉదయం రుద్రాభిషేకం నర్మదా లింగేశ్వరునికి భక్తుల చే అభిషేకం విశేషపూజలు అర్చనలు మధ్యరాత్రి 12గంటలకు లింగోద్భవ కాలంలో మహాన్యాస పూర్వక ఏకాదశి రుద్రాభిషేకం బిల్వార్చన గురువారం ఉదయం అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు శివ పార్వతుల కల్యాణ మహోత్సవం లో భక్తులు పట్టణ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి కృపకు పాత్రులు కాగలరని కోరారు ఈ కార్యక్రమంలో సీతారామ్ దీక్షిత్ విద్యాధర్ ధరణి ధర్ దీక్షిత్ అరుణ దిలీఫ్ కుమార్ దీక్షిత్ శేషు గురు నర్సింహా తదితరులు పాల్గొన్నారు

## ప్రారంభమైన ఇందిరమ్మ భవన నిర్మాణం



**కోస్గి మేజర్ న్యూస్:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం కోస్గి మండల పరిధిలోని చంద్రవంచ గ్రామంలో ప్రారంభమైనట్లు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రఘువర్ధన్ రెడ్డి తెలిపారు.సోమవారం గ్రామంలోని లబ్ధిదారులు అమృతమ్మ కు మంజూరైన ఆదర్శ ఇందిరమ్మ భవన నిర్మాణానికి అధికారులు నాయకులు భూమి పూజ చేశారు. ప్రభుత్వ ఆదేశానుసారం ఆదర్శ ఇందిరమ్మ భవన నిర్మాణానికి భూమి పూజ చేసి త్వరలో భవన నిర్మాణం చేసుకోవాలని యజమాని గోవిందు అమృతమ్మ కు సూచించారు. గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల మంజూరైన ప్రతి లబ్ధిదారుడు ఇందిరమ్మ ఇంటి నిర్మాణం చేసుకోవాలని తెలిపారు. ప్రభుత్వ సూచనల మేరకు విడుదల వారీగా నిధులు చెల్లిస్తామని సూచించారు.ఈ కార్యక్రమంలో హౌసింగ్ డిఈ హరికృష్ణ, ఎంపీడీవో శ్రీధర్ పంచాయతీ కార్యదర్శి సునీత మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రఘు వర్ధన్ రెడ్డి మాజీ ఉపసర్పంచ్ నారాయణరెడ్డి నాయకులు యాదిరెడ్డి తూర్పు అనంతయ్య తదితరులు ఉన్నారు.

## ఏఐ ప్రోగ్రామింగ్ ప్రాజెక్ట్ కు ఎంపికైన కర్ని ప్రాథమిక పాఠశాల



**మక్తల్ మేజర్ న్యూస్** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఏఐ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ప్రోగ్రాం కు పైలట్ ప్రాజెక్ట్ లో భాగంగా నారాయణ పేట జిల్లాలో 10 పాఠశాలలు ఎంపిక కావడం జరిగింది.అందులో భాగంగా మక్తల్ మండలం నుండి ఎంపికైన ప్రాథమిక పాఠశాల కర్ని లో కలెక్టర్ ఆదేశానుసారం ఏఐ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ప్రోగ్రాం ను ప్రారంభించిన మక్తల్ మండల విద్యాధికారి అనిల్ గౌడ్, కర్ని కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు వెంకటయ్య గౌడ్ లతో పాటు ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు రమేష్ గాయత్రి, ఉపాధ్యాయులు డి.వెంకటేష్, రమ్య, ప్రతిభ, కల్పన,విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## బిజెపి జిల్లా అధ్యక్షుని సన్మంచిన మండల యాదవ సంఘం ప్రధాన కార్యదర్శి



**నారాయణ పేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** నారాయణ పేట జిల్లా నూతన బీజేపీ అధ్యక్షుని దామరగిద్ద మండల అఖిల భరత యాదవ మహా సభ మండల యువ ప్రధాన కార్యదర్శి సోమవారం పార్టీ అధ్యక్షుని నివాసంలో కలిసి అభినందనలు తెలిపారు అనంతరం శాలువాతో నూతన అధ్యక్షులు సత్య యాదవ్ ను సన్మాంచారు కార్యక్రమంలో యాదవ సంఘం నాయకులు పాల్గొన్నారు

# ఆర్థిక సంక్షోభంతో కొట్టుమిట్టాడుతున్నరైతన్నలు

## - రైతు సంక్షేమ పథకాలను ప్రభుత్వం వెంటనే అమలుపరిచి ఆదుకోవాలి



**వంగూరు మేజర్ న్యూస్.** మండలంలోని రైతులు రబీ సీజన్‌లో వేసిన వేరుసెనగ పంట సరైన దిగుబడి రాక పూర్తిగా కుదేలయ్యారు. దీంతోపాటు పంట రుణమాఫీ పూర్తిగా అమలు కాక పోవడంతో పాటు రైతు భరోసా డబ్బులు సకాలంలో అందక మండల రైతులు ఆర్థిక సంక్షోభంలో కూరుకు పోయి కొట్టుమిట్టాడుతున్నారు. తెలంగాణ ప్రభుత్వం రైతుసంక్షేమ పథకాలను వెంటనే పూర్తిగా అమలుపరిచి మండల రైతులను ఆదుకోవాలని కోరుతున్నారు. ఎంతో ఆశతో గత సంవత్సరం లాగే ఈసారి వేరుశనగ పంటను అధిక విస్తీర్ణములో మండల రైతులు సాగు చేశారు. విత్తనాలు రసాయనిక ఎరువులు మందులు పనిముట్లకై అధిక వడ్డీలకు అప్పులు చేసి సేద్యం చేశారు. ఎన్నో వ్యయ ప్రయాసాలకు ఓడ్చి రాత్రి అనక పగలనకా పైరుకు నిరంతరాయంగా నీరందించి సాగు చేస్తే తీరా సరైన దిగుబడి రాక పోవడంతో రైతులు తీవ్ర నిరాశ ని స్పృహలకు గురయ్యారు. గత సంవత్సరం వేరుశనగ పంట దిగుబడిలో సగం దిగుబడి కూడా రాలేదని రైతులు ఆవేదన చెందుతున్నారు. పండిన పంటకు సరైన గిట్టుబాటు ధర కూడా లభించక రైతులు మదన పడుతున్నారు. దీంతోపాటు రెండు లక్షల రుణమాఫీ పూర్తిగా అమలు కాకపోవడంతో తిరిగి రుణాలు పొందలేక రైతులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నారు. సగం మంది రైతులకు మాత్రమే రుణమాఫీ వర్తించిందని వాపోతున్నారు. మరొకపక్క ప్రభుత్వం చెప్పిన ప్రకారం రెండు లక్షలకు పైన ఉన్న బాకీ డబ్బులను రైతులు అప్పులు చేసి బ్యాంకుల్లో చెల్లించి రుణమాఫీ కాక వడ్డీ డబ్బులు కట్టలేక రుణమాఫీ కోసం ఎదురుచూస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రెండు ఖరీఫ్ రబీ సీజన్లు దాటినా ఇంతవరకు అరకొరగా రెండు మూడు ఎకరాల రైతులకు మినహాయించి రైతులందరికీ రైతు భరోసా అందకపోవడంతో రాష్ట్ర ప్రభుత్వంపై తీవ్ర అసంతృప్తిని వ్యక్తపరుస్తున్నారు. ఇప్పటికైనా ఆర్థిక సంక్షోభంలో ఉన్న రైతులను ప్రభుత్వాలు ఆదుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధరను కల్పించాలి. సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం 2 లక్షల రుణమాఫీని పూర్తిగా అమలు చేయడంతో పాటు వెంటనే రైతు భరోసా డబ్బులను రైతుల ఖాతాలో జమ చేసి ఆదుకోవాలని మండల రైతులు కోరుతున్నారు.



ఎంతో కష్టపడి వేరుశనగ పంటను ఆరు ఎకరాలలో సాగు చేస్తే ఎకరాకు 4 క్వింటాళ్ల దిగుబడి మాత్రమే వచ్చిందని దీంతో చేసిన అప్పులు తీరక ఇబ్బందులు పడుతున్నానని వంగూరు గ్రామానికి చెందిన రైతు అందుగుల. వెంకటస్వామి తెలిపారు. ప్రభుత్వం పెట్టుబడి సాయం కింద అందించే రైతు భరోసా డబ్బులను వెంటనే అందించి ఆదుకోవాలని కోరారు.



ఐఓబి లో 80 వేల బాకీ ఉన్నా రుణమాఫీ కాకపోవడంతో తిరిగి పంట రుణం పొందలేక ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నానని ఉల్లంపల్లి గ్రామానికి చెందిన రైతు బుడ్డ నిరంజన్ తెలిపారు. వెంటనే ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు రెండు లక్షల రుణమాఫీని వర్తింపజేసి ఆదుకోవాలని కోరారు.



రెండు లక్షలకు పైన ఉన్న లక్ష రూపాయల బాకీ డబ్బులను అప్పు చేసి బ్యాంకుల్లో చెల్లించి ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు రుణమాఫీ కోసం ఎదురు చూస్తున్నానని సర్వారెడ్డి పల్లి తండాకు చెందిన మహిళా రైతు సభావత్ హసిలీ తెలిపారు. తెచ్చిన బాకీ డబ్బులకు వడ్డీ చెల్లించలేకపోతున్నానని వెంటనే ప్రభుత్వం రుణమాఫీ అమలు చేసి ఆదుకోవాలని కోరారు.

# శ్రీశైల భ్రమరాంబిక మల్లికార్జున స్వామి లకు పట్టు వస్త్రాల సమర్పణ

## - శ్రీశైల మల్లికార్జున స్వామి సన్నిధిలో అమరచింత పద్మశాలీలు పట్టు వస్త్రాల తయారీ
## - మహాశివరాత్రి సందర్భంగా గత 12 ఏళ్లుగా పట్టు వస్త్రాలను సమర్పిస్తున్న పద్మశాలీలు





**అమరచింత, మేజర్ న్యూస్:** మహాశివరాత్రి పురస్కరించుకొని ప్రతి ఏటా వనపర్తి జిల్లా అమరచింత మండల కేంద్రానికి చెందిన పద్మశాలీలు శ్రీశైల శ్రీ భ్రమరాంబిక మల్లికార్జున స్వామిలకు పట్టు వస్త్రాలను తయారుచేసి సమర్పించే సాంప్రదాయం కొనసాగుతూ వస్తుంది. అదేవిధంగా ఈ ఏడాది కూడా శ్రీశైల భ్రమరాంబిక మల్లికార్జున స్వామి లకు పట్టు వస్త్రాలను తయారు చేసేందుకు అమరచింత నుంచి పద్మశాలీలు గత వారం కిందట శ్రీశైలం లోని స్వామివారి సన్నిధిలో పట్టు వస్త్రాల స్టాండు మగ్గాన్ని ఏర్పాటు చేసుకొని పట్టు వస్త్రాలను తయారు చేశారు. సోమవారం శ్రీశైల శ్రీ భ్రమరాంబిక మల్లికార్జున స్వామి లకు తయారుచేసిన పట్టు వస్త్రాలను అమరచింతకు చెందిన చేనేత పారిశ్రామికవేత్త మహంకాల శ్రీనివాసులు, సవితారాణి లు పట్టు వస్త్రాలను శ్రీ మల్లికార్జున స్వాములకు సమర్పించారు. శ్రీశైలంలోని పద్మశాలి నిత్యాన్నాదాన సత్రంలో పట్టు వస్త్రాల స్టాండు మగ్గాపై గత వారం రోజులుగా అమరచింతకు చెందిన మహంకాల సత్యనారాయణ, మహంకాళి ఎల్లప్ప, తిరుమల శ్రీనివాసులు, మహంకాల బాలస్వామి, కడుదాసు సిద్ధమ్మ లు పట్టు వస్త్రాల తయారీలో నిమగ్నమై ఉపవాస దీక్షలతో ఉండి స్వామి వారికి సమర్పించే పట్టు వస్త్రాలను తయారు చేశారు. ప్రతి ఏటా శ్రీశైల శ్రీ భ్రమరాంబిక మల్లికార్జున స్వామి లకు అమరచింతకు చెందిన పద్మశాలీలు పట్టు వస్త్రాలను తయారు చేస్తున్నారు. అదేవిధంగా ఈ ఏడాది కూడా మహాశివరాత్రి మహోత్సవ సందర్భంగా పట్టు వస్త్రాల మగ్గాపై శ్రీ మల్లికార్జున స్వామి కి పంచాదోతి, అమ్మవారికి పట్టు వస్త్రాలను తయారుచేసి మహంకాళి శ్రీనివాసులు దంపతులు, శ్రీశైలంలోని పద్మశాలి నిత్యాన్న అన్నదాన సత్రం కమిటీ సభ్యులు కర్నాటి శ్రీధర్, మహంకాళి సత్యనారాయణ, బాలస్వామి, శ్రీనివాసులు ఆధ్వర్యంలో పట్టు వస్త్రాలకు ప్రత్యేక పూజలు చేసి స్వామివారికి సమర్పించారు.

## ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** మండలంలోని పెరపల్ల ప్రాథమిక పాఠశాలలో సోమవారం స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈసందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించి తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీసేందుకు ఇలాంటివి ఉపకరిస్తాయన్నారు. విద్యార్థులను జ్ఞానవంతులుగా తీర్చిదిద్దడంలో గురువుల కృషి వెలకట్టలేనిదన్నారు. కృషి, పట్టుదల, క్రమశిక్షణ ఉంటే జీవితంలో సాధించలేనిది ఏది ఉండదని, చిన్ననాటి నుండి లక్ష్యాలను ఎంపిక చేసుకొని వాటి సాధన కొరకు నిరంతరం కృషి చేయాలన్నారు. ఒక్కరోజు విధులు నిర్వహించిన విద్యార్థులు మాట్లాడుతూ.. ఒక్కరోజు ఉపాధ్యాయులుగా అధికారులుగా చేయడం చాలా గర్వంగా ఉందని అన్నారు. పాఠ్యాంశాలు బోధించడం గురువులకు మాత్రమే సాధ్యమని పాఠశాలలో ఉపాధ్యాయులు గా పనిచేయడం ఓ వరం అన్నారు. ప్రధానోపాధ్యాయులుగా బాలరాజు జిల్లా కలెక్టరు గా అక్షయ డీఈవోగా మౌనిక ఎంఈఓ గా కృష్ణ ఉపాధ్యాయులుగా విజయభారతి అశ్విని భవాని అఖిల్ గణేష్ పిఈటి పవిత్ర శిరీష తదితరులు బాధ్యతలు నిర్వహించారు. అనంతరం విద్యార్థులు చేసిన నృత్య ప్రదర్శనలు ఉపన్యాసాలు పాడిన పాటలు అందరిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఏఐతో విద్యార్థులకు విద్యాబోధన



**కృష్ణ మేజర్ న్యూస్ :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఏఐ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ప్రోగ్రాంకు పైలట్ ప్రాజెక్ట్ లో భాగంగా సోమవారం మండలంలోని గుడేబల్లూర్ ప్రాథమిక పాఠశాలను ఎంపీక కావడంతో ఏఐ కంప్యూటర్ ల్యాబ్‌ను మండల విద్యాశాఖాధికారి నిజాముద్దీన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి మాట్లాడుతూ ఏఐ సాంకేతిక పరిజ్ఞానంతో నూతన ఆవిష్కరణలకు నాంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీ పాఠశాల ప్రధానోపాధ్యాయులు గణేష్ సింగ్, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామకృష్ణ, ఉపాధ్యాయులు శోభారాణి ,శ్యామల, సుష్మ, రుషిక, కళ్యాణి, కుమారి, దిందప్ప, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటుకు ప్రజవాణిలో వినతి పత్రం అందజేసిన ఎస్సి ఫెడరేషన్ సభ్యులు.




**శ్రీరంగాపూర్ మేజర్‌న్యూస్:** శ్రీ రంగాపురం మండల పరిధిలోని కంబాలాపురం గ్రామం నుండి కంచిరావు పల్లి వెళ్లే రోడ్‌లో తరుచుగా జరుగుతున్న రోడ్డు ప్రమాదాలకు వాహనాల వేగం ఒక కారణం అని ఆలోచించిన శ్రీరంగాపూర్ ఎస్సి ఫెడరేషన్ సభ్యులు సోమవారం కలెక్టర్ కార్యాలయం లో జరిగిన ప్రజావాణి లో వినతి పత్రం ఇచ్చి, ఆర్‌బిడిఇ నర్సింహా రెడ్డితో చర్చించి కంబాలాపూర్ దగ్గర స్పీడ్ బ్రేకర్లు మరియు ప్రమాద సూచికలను ఏర్పాటు చేసి ప్రజలు ప్రమాదాలా బారిన పడకుండా చూడాలని కోరడమైనది. వారు సానుకూలంగా స్పందించడం జరిగింది. ఈ సందర్భంగా వాహనదారులు కూడ మద్యం సేవించి వాహనాలు నడపారాదని, శ్రీ రంగాపూర్ ఎస్సి ఫెడరేషన్ సభ్యులు ప్రజలను కోరడం జరిగిందని వారు అన్నారు. ఈ కార్యక్రమం లో ఎస్సి ఫెడరేషన్ వనపర్తి జిల్లా కన్వీనర్ %దీ% రమేష్, శ్రీ రంగాపురం మండల కార్యదర్శి జె. లక్ష్మణ్,శ్రీ రంగాపురం టౌన్ కన్వీనర్ కే. చంద్రయ్య,మరియు ఎస్సి ఫెడరేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మార్చి 8న జాతీయ లోక్ అదాలత్

### - జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి ఇందిర



**పాలమూరు మేజర్ న్యూస్ :** మార్చి 8 న జరుగబోయే జాతీయ లోక్ అదాలత్ ను విజయవంతం చేయాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఇందిరా అన్నారు. లోక్ అదాలత్ సందర్భంగా సోమవారం బ్యాంక్ మేనేజర్లతో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ వచ్చే నెల మార్చి 8 న జాతీయ లోక్ అదాలత్‌లో అధిక మొత్తంలో బ్యాంక్ ప్రి లిటిగేషన్ కేసులను పరిష్కరించుకునే అవకాశం ఉందన్నారు.కోర్టు లో పెండింగ్‌లో ఉన్న బ్యాంక్ సంబంధిత సెటిల్మెంట్ కు గుర్తించబడిన కేసులను జాతీయ లోక్ అదాలత్ లో పరిష్కారం చేసుకోవచ్చని చెప్పారు. కక్షిదారులను ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తప్పకుండా వారి కేసులలో హాజరు అయ్యేవిధంగా కృషి చేయాలని సూచించారు.

## వివాహ వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎంపీపీ సుశీల రమేష్ నాయక్.



**రాజాపూర్ మేజర్‌న్యూస్:** మండలంలోని కోర్ర తండా గ్రామపంచాయతీ లో మాజీ సర్పంచ్ హన్య నాయక్ తమ్ముని కూతురు హాసిని వివాహ వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎంపీపీ సుశీల రమేష్ నాయక్.ఈ కార్యక్రమంలో మాజీ ప్రతినిధులు పాల్గొన్నారు.

# మున్సిపాలిటీలో శాంతిభద్రతలు కరువయ్యాయి

### - శాంతిభద్రతలు కాపాడండి అంటూ ఐజ సబ్ ఇన్స్పెక్టర్కు వినతిపత్రం ఇచ్చిన భారతీయ జనతాపార్టీ అయిజ పట్టణ అధ్యక్షులు కంపాటి భగత్



**ఐజ మేజర్ న్యూస్ :** అయిజ పట్టణం మరియు మండల కేంద్రాల్లో శాంతి భద్రతలు స్తంభించిందని, దాన్ని తప్పకుండా కంట్రోల్‌లో పెట్టాల్సిన బాధ్యత సబ్‌ఇన్స్పెక్టర్ శ్రీనివాసరావు పై మరియు సంబంధిత అధికారులపై ఉందని భారతీయ జనతాపార్టీ అయిజ పట్టణ అధ్యక్షులు కంపాటి భగత్ మరియు బిజెపి కార్యకర్తలు నాయకులు అన్నారు. ఈ సందర్భంగా వారు ఐజ సబ్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసరావు కి తెలంగాణ రాష్ట్రంలోనే శాంతిభద్రతలు కరువయ్యాయని వాటి కాపాడాల్సిన బాధ్యత ప్రతి అధికారి పైన ఉందని వినతిపత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ అయిజ పోలీస్ స్టేషన్ కు కూతవేటు దూరంలో, ఒక మహిళను కారులో ఎత్తుకెళ్లి దారుణంగా గొంతు కోసి చంపడం చాలా దారుణం. అది ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది అయినా పట్టించుకునే నాధుడు లేకపాయే అంటూ శ్రీశ్రీశ్రీ తిక్కవీరేశ్వర స్వామి మహోత్సవముల సందర్భంగా ఏర్పాటుచేసిన ఫ్లెక్సీలను, మొన్నటికి మొన్న ఫ్లెక్సీలను చించడం జరిగింది, మరునాడు కొత్త బస్టాండ్ లో గల ఫ్లెక్సీ మాయ మవడం గుర్తించడం జరిగింది. ఇట్టి విషయమును అయిజ సబ్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసరావు మరియు సర్కిల్ ఇన్స్పెక్టర్ టాటా బాబు దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. కానీ ఎలాంటి ప్రయోజనం లేదు. ఈ కాంగ్రెస్ పాలనలో రాష్ట్ర రాజధాని హైదరాబాద్ లో గల తెలంగాణ పోలీస్ కమాండ్ కంట్రోల్ సెంటర్ లోకి, అత్యంత ప్రతిష్టాత్మకమైన, కట్టుదిట్టమైన భద్రత ఉండి కూడా టాస్క్ ఫోర్స్ కానిస్టేబుల్ అంటూ 3 సార్లు వచ్చి వెళ్ళిన దుండగుడు, అమాయకుడితో మోసపూరితంగా రూ.2.82 లక్షలు వసూలు చేశాడు. తెలంగాణ సెక్రటేరియట్ లోకి 4 సార్లు నకిలీ ఉద్యోగుల పేరిట గుర్తు తెలియని వ్యక్తులు రావడం చూస్తుంటే, తెలంగాణ రాష్ట్ర మంతటా శాంతిభద్రతలు క్షీణించాయి. వీరికే ఇలా ఉంటే మరి సామాన్యుల సంగతేంటి అని గట్టిగా ప్రశ్నించారు. రాత్రి పగలు తేడా లేకుండా, ఫ్లెక్సీలు చించడం, మాయమగుటం, మహిళలను అపహరించి చంపటం, ఇప్పటికీ కారును, దుండగులను గుర్తించలేకపోవడం చూస్తుంటే, అయిజ మున్సిపాలిటీలో శాంతిభద్రతలు కరువవటం, పోలీస్ యంత్రాంగం చోద్యం చూడటం చాలా దురదృష్టకరం. అయిజ మున్సిపాలిటీని కట్టుదిట్టమైన భద్రతా వలయంలో ఉంచుటకు, అత్యంత ఉపయోగపడే సీసీ.కెమెరాలు ఏర్పాటు చేయమని, పదుల సంఖ్యలో సంబంధిత అధికారులతో విన్నదించడం జరిగింది. ఇప్పటికైనా పట్టణం ఇరువైపులా మరియు ప్రధాన కూడలి లో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసి శాంతిభద్రతలను కాపాడాలన్నారు. లేనిపక్షంలో భారతీయ జనతాపార్టీ తరపున పట్టణ ప్రజలతో కలిసి వందల మందితో రోడ్లపైకి వచ్చి ధర్నాలు చేపడుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆది, రాజశేఖర్, నరసింహులు, రఘు, నరసింహులు, భీమేష్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారెడ్డి... ప్లానింగ్ బోర్డ్. క్రమశిక్షణ కమిటీ చైర్మన్ పదవులకు వెంటనే రాజీనామా చేయాలి

### - ఎమ్మెల్సీ ఎన్నికల్లో జీవన్ రెడ్డి ఓటమికి చిన్నా రెడ్డి యే కారణం...

### - 57 లక్షల రూపాయలు లంచం తీసుకున్నది నువ్వు కాదా...

### - నోరు అదుపులో పెట్టుకోకపోతే నీ బండారం అంతా బయట పెడతాం..

### - మాజీ మంత్రి చిన్నారెడ్డి పై తీవ్ర సాయిలో విరుచుకపడ్డ గోపాల్పేట మాజీ ఎంపీపీ ప్రభావతి

### - చిన్నారెడ్డి తీరుపై విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే వర్గం నాయకుల నాయకుల ఆగ్రహం





**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్. :** మాజీమంత్రి ప్రస్తుత ప్లానింగ్ బోర్డు వైస్ చైర్మన్ డాక్టర్ జి చిన్నారెడ్డికి ఏమాత్రం నైతిక విలువలు ఉన్న ఆ పదవికి. రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ చైర్మన్ పదవికి వెంటనే రాజీనామా చేయాలని వనపర్తి నియోజకవర్గ కాంగ్రెస్ ద్వితీయ శ్రేణి నాయకులు పేర్కొన్నారు. ప్రణాళిక సంఘ ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డి మతిస్థిమితం కోల్పోయి మాట్లాడుతున్నారు అని కాంగ్రెస్ ఎమ్మెల్యే వర్గం తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. సోమవారం వనపర్తి జిల్లా కేంద్రంలో తరుణి ఫంక్షనల్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే వర్గం నాయకులు.. మాట్లాడుతూ రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు మతిభ్రమించి మాట్లాడుతున్నాడు అని ఎమ్మెల్యే వర్గంపై లేనిపోని ఆరోపణలు చేసి దిగజారి రాజకీయాల చేస్తూరు. ఆదివారం విలేకరుల సమావేశంలో చిన్నా రెడ్డి గోపాల్పేట్,ఘనపూర్ లో ప్రజలు నాయాలపై చేసిన ఆరోపణలు రుజువు చేయాలి, లేకుంటే వనపర్తి నుంచి తరిమికొట్టే రోజులు దగ్గరలో ఉన్నాయని హెచ్చరించారు వనపర్తి పట్టణ అధ్యక్షుడు చీర్ల చందర్ మాట్లాడుతూ వనపర్తి ఎమ్మెల్యే మెగా రెడ్డి కాంగ్రెస్ పార్టీలో క్రమశిక్షణ హుందాతనంతో ఉండాలని కాంగ్రెస్ పార్టీ నాయకులకు సూచించారు. తప్పుడు ఆరోపణలపై చిన్నారెడ్డి మతి భ్రమించి మాట్లాడుతున్నారు వనపర్తి అభివృద్ధిలో కోసం పాటుపడాలి తప్ప కాంగ్రెస్ పార్టీలో కో లహాలు సూచించడానికి కాదు అని సూచించారు మాజీ మునిసిపల్ చైర్మన్ పుట్టపాకల మహేష్ మాట్లాడుతూ గతంలో టిఆర్ఎస్ ప్రభుత్వం లో ఉన్నప్పుడు ఏరోజైనా ప్రభుత్వాన్ని ప్రశ్నించారా, ఎక్కడైనా ధర్నాలు చేశారా ప్రతిపక్షం నాయకుడుగా ఉండి పరోక్షంగా ప్రభుత్వానికి మద్దతు తెలిపిన మీరు ఈరోజు కాంగ్రెస్ పార్టీలో ఉండి కాంగ్రెస్ ప్రభుత్వం పై బు రుదజేల్లడం సిగ్గుచేటని ఇలాంటి రాజకీయాలు మానుకొని ఇంట్లో కూర్చోవాలని హితువు పలికారు కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త లకాకుల సతీష్ మాట్లాడుతూ వనపర్తి పట్టణంలో గతంలో ఏనాడైనా టిఆర్ఎస్ ప్రభుత్వం పై గతంలో ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు నాగర్ కర్నూల్ చివర్లో ప్రభుత్వ డిగ్రీ కాలేజ్ చిన్నగుంటపల్లి దగ్గర మార్కెట్ యార్డులు పెట్టారు అప్పుడు గుర్తుకు రాలేదా పక్క నియోజవర్గం అని కాంగ్రెస్ పార్టీలో ఉండి కాంగ్రెస్ పార్టీపై బురద చల్లడం ఎంతవరకు సమాజం అని ఎదవ చేశారు సాయి చరణ్ రెడ్డి మాట్లాడుతూ ఘనుపూర్ మండలంలోని ఎమ్మెల్యే వర్గంపై లేనిపోని ఆరోపణలు చేసి నీకు ఉన్న విలువను కూడా పోగొట్టుకున్నావ్ గతంలో కాంగ్రెస్ పార్టీ కొరకు మా నాన్న ఎంతో కష్టపడ్డాడు కాంగ్రెస్ పార్టీలో గత 25 సంవత్సరాల నుంచి కాంగ్రెస్ పార్టీకి కష్టపడి నీకోసం పనిచేశాం నిన్ను నమ్ముకున్న కాంగ్రెస్ పార్టీ నాయకులను బిచ్చగాళ్ళని చేశావు తప్ప ఎక్కడ కూడా ఏ నాయకుడు ఎదగకుండా చేశావు. మన్య జీవన్ రెడ్డి దగ్గర 57 లక్షల రూపాయలు తీసుకున్నాంవ్ దానికి తగిన ఆధారాలు నా దగ్గర ఉన్నాయి. ఎప్పుడైనా ఎక్కడైనా పిలిస్తే అన్ని ఆధారాలతో వస్తాను దానికి నువ్వు సిద్ధమా అని సవాల్ విషరారు స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకుడు శర్వాంధా మాట్లాడుతూ... చిన్నారెడ్డి వయసు మీద పడి ఏదో మాట్లాడుతున్నాడు గతంలో ఉన్న బి ఆర్ఎస్ పార్టీ నాయకులను మెప్పు పొందేందుకు దిగజారి మాటలు మాట్లాడుతున్నాడు అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే ఎమ్మెల్సీ ఎలక్షన్లో డబ్బు తెచ్చుకొని మాకు పంచాడు అని నిరాధార ఆరోపణలు చేస్తున్నాడు ఒక పైసా కూడా ఇవ్వలేదు, బి ఆర్,ఎస్ పార్టీ నాయకులు పై వ్యతిరేకంతో పార్టీ నుండి వచ్చాం తప్ప డబ్బుల రాజకీయం చేయలేదు అని ఎదవ చేశారు. మాజీ మంత్రి చిన్నారెడ్డి చేసిన వ్యాఖ్యలపై త్రివస్థాయిలో విరుచుక పడ్డారు తినే నీకు అసలు గోపాల్పేట మాజీ ఎంపీపీ.. ప్రభావతి మాట్లాడుతూ.. చిన్నా రెడ్డి నీపై నిన్నటి వరకు నాకు చాలా గౌరవంగా ఉండేది. నువ్వు చేసిన ఆరోపణలు మేం నెత్తిన రూపాయి పెడితే ఆటనకు చెల్లం అన్న మాటలపై త్రివ స్థాయిలో విరుచుక పడ్డ ఎంపీపీ ప్రభావతి శవాలపై ఏరుకున్న కుటుంబం కాదు మేము మా కుటుంబకి నిచ్చిన ఆస్తులను పోగొట్టుకున్నాం, నీ వెనకాల తిరిగి కాలం డబ్బులు పోగొట్టుకున్నాం తప్ప నీ నుంచి ఎప్పుడు అభివృద్ధి చెందలేదు, గోపాల్పేట మండలంలో మార్కెట్ యార్డ్ శంకుస్థాపన చేస్తే నా భర్త పై లేనిపోని ఆడపిల్లలు చేస్తున్నారు మేము భూస్వాములం కాదు, మాకు నాలుగు ఎకరాల భూమి ఉన్న నాయకులం, నీలా వందల ఎకరాలు ఉన్న భూస్వామిని కాదు నిన్ను నమ్ముకొనీ ఆస్తులు పోగొట్టుకున్నామని అని అన్నారు. వనపర్తి నియోజకవర్గం రావుల చంద్రశేఖర్ రెడ్డి,చిన్నారెడ్డి నిరంజన్ రెడ్డి తప్ప మిగతా వ్యవసాయ కుటుంబానికి సంబంధించిన నాయకులు రావద్దా, మేము పోలికపాడు గ్రామంలో ప్రతిరోజు మా ఇంటి దగ్గర రోజు పది నుంచి 20 మంది పేద ప్రజలకు అన్నం పెడుతున్నాం నీ వెంట తిరిగే నాయకులకు కనీసం మంచినీళ్లు కూడా ఇవ్వవు నువ్వేనా సత్య శీలా రెడ్డిని మాట్లాడేది నువ్వెంత నీ బ్రతుకు ఎంత గోపాల్పేట్ మండల ప్రజలకు అందరికి తెలుసు అని ఎదవ చేశారు. అని ఆమె విమర్శించారు. కార్యక్రమంలో వనపర్తి పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు, గోపాల్పేట మండలం కాంగ్రెస్ పార్టీ నాయకులు, రేవల్లి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఏదుల మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఖిల్లా ఘనపురం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు

## మార్కెట్ యార్డ్‌కు రెండు రోజులు సెలవులు : మార్కెట్ కార్యదర్శి శివరాజ్



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** కల్వకుర్తి వ్యవసాయ మార్కెట్ యార్డుకు రెండు రోజుల సెలవులు ఉన్నాయని మార్కెట్ కార్యదర్శి శివరాజ్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. మంగళవారం వారాంతపు సెలవు, బుధవారం మహాశివరాత్రి పండుగ సందర్భంగా మార్కెట్ యార్డులో ఎలాంటి క్రయవిక్రయాలు జరగవని రైతులు, కమిషన్ ఏజెంట్లు, ఖరీదు దారులు గమనించాలని సూచించారు, గురువారం రోజున మార్కెట్ యార్డులో క్రయ విక్రయాలు యధావిధిగా జరుగుతాయని రైతులు తమ ధాన్యాన్ని మార్కెట్ యార్డ్ కి తీసుకురావాలని మార్కెట్ కార్యదర్శి శివరాజ్ పేర్కొన్నారు.

## చికెన్ మేళా




**అచ్చంపేట మేజర్‌న్యూస్:** అచ్చంపేట పట్టణంలో గల చికెన్ సెంటర్ యజమానులు పట్టణంలోని కన్నయ్య రైస్ మిల్ ప్రాంగణంలో చికెన్ మేళా నిర్వహించారు పట్టణ ప్రజలు భారీగా తరలివచ్చి చికెన్ భోజనం ఆరగించారు. ఈ సందర్భంగా చికెన్ సెంటర్ యజమానులు రత్నాకర్ రావు, ఆంజనేయులు, అడిపాల నరేందర్ రెడ్డి, వెంకటేస్ గౌడులు మాట్లాడుతూ వివిధ ప్రాంతాల్లో కోళ్లు అంతుచిక్కని వ్యాధితో చనిపోతుండగా చికెన్ కొనుగోలు పడిపోయిన విషయం విధితమే ఈ మేళాలో సుమారు కొన్ని గంటల వ్యవధిలోనే 200 కేజీల చికెన్ రెండు వేల గుడ్లు ఖాళీ అయ్యాయని, బర్డ్ ఫ్లూ పై అవగాహన పెంచేందుకు చికెన్ మేలా నిర్వహించినట్లు వారు తెలిపారు. చికెన్ ప్రియులు బర్డ్ ఫ్లూ పై అనుమానాలు వద్దని, వదంతులను నమ్మవద్దని, చికెన్ కొనుగోలుదారులకు వారు విజ్ఞప్తి చేశారు.

## బొలెరో వాహనం ఢీ కొట్టి యువకుడు మృతి



**ఐజ మేజర్ న్యూస్ :** జోగులాంబ గద్వాల జిల్లా వడ్డేపల్లి మండలం శాంతినగర్ పట్టణంలో బొలెరో వాహనం ద్విచక్ర వాహనం డి కొట్టి ఒకరు మృతి చెందగా మరో ఇద్దరికి తీవ్ర గాయాలు అయ్యాయి అని స్థానికులు తెలిపారు. మృతుడు బుడమోర్స్ గ్రామానికి చెందిన మురళిగా గుర్తించారు మృతుడు ఇంటర్మీడియట్ చదువుతు ఉదయకాలమున పనుల నిమిత్తమై శాంతినగర్ పట్టణం బయలుదేరగా మార్గమధ్యంలో బొలెరో వాహనం ఢీ కొట్టి అక్కడికక్కడే మృతి చెందాడని స్థానికులు పేర్కొన్నారు. యువకుడి మృతితో బుడమోర్స్ గ్రామంలో విషాయ ఛాయలు అలుముకున్నాయి.

## ఆపద సమయంలో అండగా నిలిచిన స్నేహితులు



**అచ్చంపేట అర్బన్ మేజర్ న్యూస్ :** ఆపద సమయంలో అండగా నిలిచి మేమున్నామని బరోసా కల్పించిన 2005-06 పదవ తరగతికి చెందిన విద్యార్థులు వివరాల్లోకి వెళ్తే తమతోటి కలిసి చదివిన తోటి మిత్రుడు మందుల శంకర్ విద్యుత్ షాక్ తో మరణించడం జరిగింది విషయం తెలుసుకున్న మిత్రులు అందరు కలిసి ఆ కుటుంబానికి తక్షణ ఆర్థిక సహాయంగా 22800 రూపాయలు వారి పిల్లల పేరు మీద ఫిక్సెడ్ డిపాజిట్ చేసి కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటామని హామీ ఇచ్చారు కార్యక్రమంలో కొలువుల కృష్ణ తోటి మిత్రులు పాల్గొన్నారు

## శీరామ పూజ స్టోర్ షాప్‌ను ప్రారంభోత్సవం.చేసిన అంబత్రాయ క్షేత్ర పీఠాధిపతులు



**దేవరకద్ర, మేజర్ న్యూస్** .దేవరకద్ర మండల కేంద్రంలోని శ్రీ వీరప్పయ్య షాపింగ్ షాపింగ్‌కాంప్లెక్స్‌నందు శ్రీరామపూజ స్టోర్ షాప్ ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా శ్రీశ్రీశ్రీ ఆదిత్యపరాశ్రీ స్వామి హాజరైనారు. ఈ సందర్భంగా కౌకుంట్ల మండలానికి చెందిన నీలి మహేష్, పుట్టపల్లి గ్రామానికి చెందిన బీచ్పల్లి మహేష్ ఆధ్వర్యంలో సోమవారం శ్రీరామ పూజ స్టోర్ షాప్ ను పరాశ్రీ స్వామి ప్రారంభించారు. పూజ అనంతరం స్వామివారికి ఘనంగా శాలువాతో సత్కరించారు. పలువురు స్వామివారి ఆశీస్సులు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో కౌకుంట్ల దేవరకద్ర మండల ప్రజలు నాయకులు మహిళలు మరియు చెన్నకేశవ స్వామి భజన మండలి సభ్యులు పాల్గొన్నారు.

## వైండింగ్ రాములను పరామర్శించిన జిల్లా బిఆర్ఎస్ పార్టీ నాయకులు బాసు హనుమంతు నాయుడు



**గద్వాల మేజర్ న్యూస్:** గద్వాల పట్టణంలోని రాష్ట్ర వాల్మీకి నాయకులు వైండింగ్ రాములు అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకొని వారి స్వగృహానికి వెళ్లి ఆయన ఆరోగ్యం పరిస్థితి ఎలా ఉందని అడిగి తెలుసుకున్నారు. మెరుగైన వైద్యం తీసుకోవాలని వారికి బాసు హనుమంతు నాయుడు సూచించారు.

## అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ పట్టివేత



**కృష్ణ మేజర్ న్యూస్ :** ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్‌ను పట్టుకున్నట్లు ఎస్ఐ నవీద్ తెలిపారు. సోమవారం మండల పరిధిలోని ముడుమాల్ లో తెల్లవారుజామున పోలీసులు బస్తీ తిరుగుతున్న సమయంలో గ్రామ శివారులోని కృష్ణ నది నుంచి ఒక ట్రాక్టర్ తో ఇసుక తరలిస్తుండగా ట్రాక్టర్ ను ఆపి తనిఖీ చేసి, ట్రాక్టర్ ఓనర్ గడుగు వెంకటేష్ ను విచారించగా ఎలాంటి అనుమతి పత్రాలు లేకుండా అక్రమంగా నది నుంచి ఇసుక తరలించడంతో ట్రాక్టర్ ను పోలీస్ స్టేషన్ తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు. ప్రభుత్వ అనుమతులు లేకుండా ఎవరైనా అక్రమంగా ఇసుక తరలించినట్లయితే వారి పై చట్ట ప్రకారం కఠిన చర్యలు తప్పవని ఎస్సై నవీద్ హెచ్చరించారు.

## రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొని వ్యక్తి మృతి

**నవాబుపేట్ మేజర్ న్యూస్:** రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొని వ్యక్తి మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని అమ్మాపూర్ లో చోటుచేసుకుంది. ఎస్ఐ విక్రమ్ తెలిపిన వివరాల ప్రకారం అమ్మాపూర్ గ్రామానికి చెందిన అంకూరి కృష్ణయ్య(57)ఈనెల19వ,తేదీన తన పనులు ముగించుకొని నవాబుపేట్ నుండి రాత్రి 8 గంటల సమయంలో తన ద్విచక్ర వాహనం(టీవీఎస్)పై అమ్మాపూర్ గ్రామానికి తిరిగి వెళుతుండగా,మండల కేంద్రానికి చెందిన సమీర్ అనే వ్యక్తి తన ద్విచక్ర వాహనతో ఢీకొట్టడంతో కృష్ణయ్య తలకు,కాళ్లకు బలమైన అయ్యాయి. 108 వాహనంలో కృష్ణయ్యను జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా,జిల్లా వైద్యుల సలహా మేరకు మెరుగైన చికిత్సకు హైదరాబాదులోని ఉస్మానియా ఆసుపత్రికి తీసుకెళ్లగా,అక్కడ చికిత్స పొందుతూ ఆదివారం రాత్రి కృష్ణయ్య మృతి చెందినట్లు,కృష్ణయ్య కుమారుడు మణికంఠ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి,దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ విక్రమ్ తెలిపారు.

## విద్యార్థులు ఆత్మస్థైర్యంతో ముందుకు సాగాలి



**మహబూబ్ నగర్ మేజర్ న్యూస్ :** సోమవారం బ్రైట్ గ్రామర్ పాఠశాలలో పదవ తరగతి విద్యార్థిని,విద్యార్థులకు సైకోథెరపిస్ట్ విష్ణు ప్రియ కౌన్సిలింగ్ ఇచ్చారు. విష్ణు ప్రియ మాట్లాడుతూ,పరీక్షల నేపథ్యంలో విద్యార్థులు ఎలా చదవాలి, గుర్తుపెట్టుకొని ఎలా పరీక్షలకు సిద్ధం కావాలో చెప్పారు. ఇష్టపడి చదవండి అనుకున్న లక్ష్యం సాధించ వచ్చు అన్నారు. పాసిటివ్‌గా ఆలోచించాలి, దృఢసంకల్పంతో ముందుకు సాగాలన్నారు. ఉపాధ్యాయుల పర్యవేక్షణలో అనుమానాలు నివృత్తి చేసుకొని మంచి మార్కులు పొందాలన్నారు. మార్కులతో పాటు మార్పు ముఖ్యమన్నారు. రోజువారీ జీవితంలో యోగా అలవర్చుకోవాలన్నారు. పౌష్టికాహారం తీసుకోవాలి, సరిపడా నీరు తాగాలి అన్నారు. కార్యక్రమంలో యాజమాన్యం జైన రాఘవేంద్రర్ రెడ్డి, ప్రిన్సిపల్ ఓం ప్రకాష్, ఉద్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## శ్రీశైలం యాత్ర కు వెళ్లే ఆర్టీసీ బస్సుల చార్జీలు పెంచడం దారుణం తక్షణమే తగ్గించాలని డిమాండు - బిజెపి జిల్లా అధ్యక్షుడు సత్య యాదవ్



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్‌న్యూస్:** శివరాత్రి పర్వదిన సందర్భంగా శ్రీశైలానికి కి వెళ్లే ఆర్టీసీ బస్సుల చార్జీలు 50% పెంచడం దారుణమని హిందువుల పర్వదినాల సమయంలోనే ఇలా ఆర్టీసీ చార్జీలు పెంచడం ఎంత మేరకు సమంజసం? అంటూ బీజేపీ అధ్యక్షుడు సత్యాయదవ్ సోమవారం పత్రిక సమావేశంలో తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం పెంచిన ఆర్టీసీ చార్జీలు తక్షణమే తగ్గించాలని డిమాండు చేశరు ఒకవైపు మైనార్టీల ఆధ్యాత్మిక యాత్రలకు ప్రోత్సాహకాలాందిస్తూ మరోవైపు హిందువుల పర్వదినాలను కాంగ్రెస్ ప్రభుత్వం ఖజానాను నింపే అవకాశం గా మలచుకుంటుందని లౌకికవాదం ముసుగులో హిందూ పండుగల సమయంలో హిందువులపై ఆర్థిక దోపిడీకి పాల్పడడం కాంగ్రెస్ పార్టీ నీచ సంస్కృతికి నిదర్శనమని మండి పడ్డారు ఇలాంటి చర్యలను హిందువులు సంఘటితమై ఎదుర్కొని ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పాలనీ చూచించారు శ్రీశైలం కి వెళ్లే ఆర్టీసీ బస్సులకు 50% చార్జీలు పెంచే నిర్ణయాన్ని ప్రభుత్వం తక్షణం ఉపసంహరించుకోవాలి లేకపోతే కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజాక్షేత్రంలోని తగిన బుద్ధి చెప్పాల్సి వస్తుందనీ ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు

## యువత స్వయం ఉపాధి వైపు దృష్టి సారిస్తూనే ప్రభుత్వ ఉద్యోగాల కోసం పోటీపడాలి - ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి...

### సొలిపూర్‌లో పెయింట్స్ దుకాణాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే



**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్:** రుక్కన్నపల్లి తాండాకు చెందిన యువకుడు సచిన్ ఖిల్లా గణపురం మండలం సోలిపూర్ గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసుకున్న పెయింట్స్ మరియు హార్డ్వేర్ దుకాణాన్ని సోమవారం వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి ప్రారంభించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ యువకులు స్వయం ఉపాధి పై ప్రత్యేక దృష్టి సారిస్తూనే, ప్రభుత్వ ఉద్యోగ సాధనలోనూ పట్టు సాధించాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు పెయింట్స్ మరియు హార్డ్వేర్ దుకాణాన్ని ఏర్పాటు చేసుకున్న సచిన్ ను ఎమ్మెల్యే అభినందించారు కార్యక్రమంలో ఖిల్లా ఘనపురం మాజీ జెడ్పిటిసిసోలిపురం రవీందర్ రెడ్డి, ముందరి తండా మాజీ సర్పంచ్ జయంతిశంకర్ నాయక్, గ్రామస్తులు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రజల అర్జీలను వేగంగా పరిష్కరించాలి - అదనపు కలెక్టర్ ఆర్ వెంకటేశ్వర్లు



**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా ప్రజల నుంచి స్వీకరించిన ఫిర్యాదులు, అర్జీలను వేగంగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి అదనపు కలెక్టర్ రెవెన్యూ జి వెంకటేశ్వర్లు, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు యాదయ్య, ఆర్డీవో సుబ్రహ్మణ్యం తో కలిసి హాజరై ప్రజల నుంచి అర్జీలు, వినతులు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యలకు పరిష్కారం చూపే బాధ్యత అధికారులపై ఉందన్నారు. ప్రజావాణి కార్యక్రమంలో 66 దరఖాస్తులు వచ్చాయని కలెక్టర్ తెలిపారు. ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులు, అర్జీలను పరిశీలించి, సత్వర పరిష్కారం చూపేలా సంబంధిత శాఖల జిల్లా స్థాయి అధికారులు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. పెండింగ్ లో ఉన్న దరఖాస్తులను పరిశీలించి, వెంటనే పరిష్కరించేలా తగు చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. సీఎం, జిల్లా మంత్రి ప్రజావాణి నుంచి వచ్చిన, పెండింగ్ లో ఉన్న అర్జీలను సైతం వారంలో పరిష్కరించాలని అన్ని శాఖల అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణికి 10 ఫిర్యాదులు -జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్



**నారాయణ పేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ పెండింగ్ లో ఉన్న అర్జీలను వెంటనే పరిష్కరించాలని కలెక్టర్ సిక్తా పట్నాయక్ అధికారులకు సూచించారు. ప్రజావాణి సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 10 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్కు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా, అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ రెవిన్యూ బెంషాలం ఆర్. డి. ఓ. రాంచందర్, ఎ. ఓ. జయసుధ వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఫిర్యాదుల ప్రజల సమస్యలను పరిష్కరించాలి, జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్



**గద్వాల మేజర్న్యూస్:** ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ వచ్చిన ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ అధికారులకు సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 22 ఫిర్యాదులు అందాయి.జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్ తో పాటు అదనపు కలెక్టర్లు లక్ష్మి నారాయణ,నర్సింగరావులకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా,అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ,ప్రజల సమస్యలను పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ శ్రీనివాస రావు,వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## బాధితుల నుండి వచ్చిన ఫిర్యాదుల పట్ల వెంటనే స్పందించి చట్టప్రకారం చర్యలు చేపట్టాలి

**గద్వాల మేజర్ న్యూస్:** బాధితుల నుండి వచ్చిన ఫిర్యాదుల పట్ల వెంటనే స్పందించి చట్టప్రకారం చర్యలు చేపట్టాలని జిల్లా ఎస్పీ టి. శ్రీనివాస రావు ఐపీఎస్ పోలీస్ అధికారులను ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 10 మంది బాధితుల ఫిర్యాదులను జిల్లా ఎస్పీ క్షుణ్ణంగా పరిశీలించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. భూ వివాదాలకు సంబందించిన పిర్యాదులు, కొడుకులు తల్లిదండ్రులులను చూడక పోవడం, అన్నదమ్ముల మధ్య బాగా పరిష్కార పిర్యాదులు, లైంగిక వేధింపులకు సంబంధించిన పిర్యాదులు మరియు భర్త వేదింపులకు సంబంధించిన ఫిర్యాదులను ఎస్పీ పరిశీలించారు. ఫిర్యాదులపై క్షేత్రస్థాయిలో విచారణ జరిపి చట్టపరమైన చర్యలు తీసుకొవాలని సంబంధిత ఎస్సై లను, సీ.ఐలను జిల్లా ఎస్పీ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డి.ఎస్పి వై.మోగిలయ్య పాల్గొన్నారు.

# కుట్ర రాజకీయాలనీ కూకటి వేళ్ళతో కూల్చేద్దాం

### - ఎమ్మెల్యే రాజకీయ ఎదుగుదలను చూసి ఓర్చుకోలేని శిఖండి పాత్రధారులు

### - నువ్వు శ్రీరామచంద్రుడివి, ఓటమే ఎరుగని అజాత శత్రువువి - కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు ఏ రవికుమార్



**మక్తల్ మేజర్ న్యూస్** పట్టణ కేంద్రంలో ఎమ్మెల్యే వాకిటి శ్రీ హరి ఇంటి పైన రేకులు వేసుకుంటే, వయసు పై బడిన వారు ఎక్కడానికి రూ.6 లక్షలతో లిఫ్ట్ పెట్టుకుంటే ఓర్వలేక విషం కక్కే వీరికా తను భయపడేది. ఎక్కుకుంటూ తొక్కుకుంటూ రాలేదు శ్రీహరి అన్న ప్రజల ప్రేమను గెలిచుకుంటూ వచ్చాడు. కుట్రలు కుతంత్రాలు కడుపుమంటలు సహజమే అయినా పరువు తీద్దాం, గౌరవం మీద దాడి చేద్దామని మీరనుకుంటే అది బ్రమే. ప్రజల సౌకర్యం కోసమే ఇంటి నిర్మాణంలో మార్పులు చేశాడు దానికే ఓరువలేక గొంతు చించుకొని తెరవెనక నాటకాలు ఆడుతూ తమ నాయకుడు ఎమ్మెల్యేను అసభ్యంగా మాట్లాడితే ఖబర్దార్ మరోసారి ఇలా చోటు చేసుకుంటే తీవ్ర పరిణామాలు తప్పవంటూ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు ఏ రవికుమార్ లేఖలు రాసిన ఆగంతకులను హెచ్చరించారు. ఈ సందర్భంగా సోమవారం ఆయన ఒక ప్రకటనలో ద్వారా మాట్లాడుతూ చెయ్యి చాపిన ప్రతి ఒక్కరికి తనకు తోచినంత ఇచ్చి ఇప్పించి గొప్ప పేరు తెచ్చుకున్నాడు తమ నాయకుడు ఎమ్మెల్యే శ్రీహరి అన్న. స్వార్థంతో కూడిన పనులు చేయలేదనో, వ్యక్తిగత లాభాలు చూపలేదనో కక్ష పెంచుకొని ఎమ్మెల్యే కుటుంబంపై అబండాలు మోపాలని చూస్తున్నారు కొందరు తిరగనికి ఆడంగవి వెధవలు అంటూ మండిపడ్డారు. నిజాలు తెలియకుండా, సాక్షాలు లేకుండా పిచ్చి కూతలు కూస్తే పరిణామాలు తీవ్రంగా ఉంటాయనీ రవికుమార్ హెచ్చరించారు. ఎమ్మెల్యే పేరు చెప్పుకుని ఎవడో తిని ఉండొచ్చు. అంతమాత్రాన ఆధారాలు లేకుండా అడ్డంగా కూస్తున్నారు. గతంలో భర్త వెంట భార్య రాలేదా, గెలుపోటములకు బాధ్యత వహించలేదా, సామాన్య కుటుంబంలో పుట్టి సర్పంచ్ గా జడ్పిటిసిగా ఇప్పుడు ఎమ్మెల్యేగా భర్తకు తోడుగా ఓటమే ఎరుగని విజయాలను అందిస్తున్న ఆమెను వేలెత్తి చూపడానికి మనసెలా ఒప్పింది తెర వెనుక శిఖండులారా అంటూ ఆయన తీవ్ర ఆవేదనతో మండిపడ్డారు. ఆమె కూడా ఒకప్పటి ఎంపీటీసీ అన్న సంగతి మరిచిపోయారా.తన వారసత్వ రాజకీయం కొనసాగింపు కొరకు కొడుకుని దింపడంలో తప్పుందా. మరో పదేళ్లు కూడా వీళ్ళే ఉంటారేమోనని భయపడుతున్నారా, జీర్ణించుకోలేకపోతున్నారా ఎందుకు ఇంత మీకు అక్కాసు అంటూ పనులు చేయడానికి కాంట్రాక్టర్లను అడుక్కోవలసి వస్తుంది. వాళ్లతో 30% కమిషన్ తీసుకుంటాడా. ఎవడైనా ఇస్తాడా. ఓండు ఇసుక గతంలో జరగలేదా పేపర్లలో చూడలేదా, మరి ఇప్పుడు మన ఇసుక వాహనం యాప్ ద్వారానే సప్లై అవుతుంది కదా. విషయ పరిజ్ఞానం లోకజ్ఞానం లేని మీరు పిచ్చి రాతలు రాస్తూ కారుకూతలు కూస్తూ ఆవాకులు చివాకులు పేలుస్తూ ఎమ్మెల్యే మీద బురద అంటివ్వాలని చూస్తుంటే గాజులు తొడుకొని ఇక్కడ కూర్చున్న వాళ్ళు ఎవరు లేరని ఆయన ఆవేదనతో మండిపడ్డారు. దమ్ము ధైర్యం ఉంటే ముందుకొచ్చి నిలదీయాలి. మనసులో కుట్ర పెట్టుకుని మంత్రి పదవి వస్తే ఇక మనల్ని మించిపోతాడని అక్కసుతో అడ్డం పడడానికి వేస్తున్న కుట్రలే ఇవి అని అన్నారు. మక్తల్ ప్రజలారా శ్రీహరి అన్న మీకు సోదర సమానుడే. అతని జీవితం మీకు తెలిసిన, తెరిచిన పుస్తకమే. రాజకీయ శక్తులు దొంగ చాటుగా కుట్రలు పన్నుతూ శ్రీహరి అన్నకి మంత్రి పదవి రానీయకుండా చేస్తున్న ప్రయత్నం ఇది. అన్న అతి మంచితనం వల్లే ఈరోజు వీళ్లు ఇలా రెచ్చిపోతున్నారు. ఇక తగ్గేదే లేదు. ఈ కుట్రలు చేస్తున్నవారు తెర వెనక ఉండి నడిపిస్తున్న వారు ఏదో ఒక రోజు బయటికి రాక మానరు శిక్ష పడక తప్పదు. ఈ ఐదేళ్లు సాధ్యమైనంతవరకు అభివృద్ధి చేసి చూపిస్తాడు తమ నాయకుడు శ్రీహరి అన్న అంటూ అన్నారు. మక్తల్ చరిత్రలో మునుపెన్నడూ జరగని అభివృద్ధిని చేసి చూపిస్తాడు. తమ నాయకుడు శ్రీహరి అన్న స్థానికుడు, బడుగు బలహీన వర్గానికి చెందిన వాడు, మీరు కాకపోతే మరెవరు అండగా ఉంటారు. ఒక పేద సామాన్య కార్యకర్త ఈరోజు ఎమ్మెల్యేగా అయ్యాడంటే అది మక్తల్ నియోజకవర్గ ప్రజలు కడుపులో దాచుకొని భుజానమోసి చేసిందే కదా. రాబోయే కాలంలో అదృష్టం బాగుంటే మంత్రి పదవి కూడా వరిస్తుంది. ఆయన చేస్తున్న సేవలు మక్తల్ ప్రజలు గుర్తిస్తూనే ఉన్నారు. ప్రతి ఒక్కరూ ఎమ్మెల్యే మీద కుట్రలు కుతంత్రాలు పన్నుతున్నా వారిని కనుక్కొని భరతం పట్టాలని విజ్ఞప్తి చేస్తున్నామని రవికుమార్ ఈ సందర్భంగా తెలియజేశారు.

## జిల్లా గ్రంధాలయాన్ని సందర్శించిన స్వతంత్ర ఎమ్మెల్యే అభ్యర్థి దయానంద్ ముదిరాజ్



**వనపర్తి టౌన్ మేజర్ న్యూస్ :** సోమవారం రోజు వనపర్తి పట్టణంలో జిల్లా గ్రంధాలయాన్ని వనపర్తి నియోజకవర్గం స్వతంత్ర ఎమ్మెల్యే అభ్యర్థి దయానంద్ ముదిరాజ్ సందర్శించారు యువత నిరుద్యోగులు పూర్తిస్థాయిలోగ్రంధాలయాలన వినియోగించుకోనీ ఉన్నత లక్ష్యాలను అధిరోహించాలని అయన కోరారు. వనపర్తి నియోజకవర్గంలోఉన్నటు వంటి అని గ్రంథాలయాలను కూడా బలోపేతం చేయాలని జిల్లా గ్రంధాలయంలో వాచ్ మెన్ను ఏర్పాటు చేయాలనిఅయన కోరారు వనపర్తి జిల్లా గ్రంధాలయంలో రోజుకు చుట్టుపక్కన గ్రామాల నుంచి పట్టణ నిరుద్యోగులు వంద నుంచి 150 మంది గ్రంధాలయాన్ని ఉపయోగించు కుంటున్నట్టు సిబ్బంది తెలియజేశారని 10 లక్షల రూపాయల ఆర్థిక వ్యయంతో మహిళలకు ప్రత్యేక వాష్ రూమ్స్ ఏర్పాటు చేస్తున్నామని సిబ్బంది తెలియజేశారని తెలిపారు ఏరీడర్బికమ్ ఏ లీడర్ పుస్తక పఠనం ద్వారా అద్భుతమైన విషయాలను తెలుసుకుని జ్ఞానాన్ని పెంపొందించుకునే అవకాశం ఉందని పుస్తకాన్ని తల దించుకొని చూడడం వల్ల మనం తలెత్తుకునీ జీవితం కొనసాగించ వచ్చని తెలిపారు. వార్డుల్లో కూడా కమ్యూనిటీ భవనాల్లో మినీ లైబ్రేయన్స్ దాతల సహకారంతో ఏర్పాటు చేసినట్లు అయితే యువత కు ఉపయోగకరంగా ఉంటుందని అభిప్రాయ పడ్డారు అనంతరం నిరుద్యోగులతో ముచ్చటించారు ప్రస్తుతం జాబ్ క్యాలెండర్ ప్రభుత్వ%శీ% విడుదలచేస్తే నిరుద్యోగులకు ఉపయోగకరం గా ఉంటుందని అయన కోరారు

## పోలీస్ స్టేషన్లకు వచ్చే బాధితుల సమస్యలను చట్ట పరిధిలో పరిష్కరించాలి : ఎస్పీ రావుల గిరిధర్



**వనపర్తి క్రైమ్ మేజర్ న్యూస్ :** సోమవారం వనపర్తి జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ . రావుల గిరిధర్ ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఫిర్యాదుదారుల సమస్యలను విని వాటిని చట్టప్రకారం పరిష్కరించాల్సిందిగా సంబందిత అధికారులకు పలుసూచనలు చేయడమైనది. సోమవారం నాడు ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 05 మంది ఫిర్యాదుదారుల నుండి అర్జీలను స్వీకరించి వాటిని తక్షణ పరిష్కారం కోసం సంబంధిత స్టేషన్ ల యొక్క ఎస్సైలకు మరియు సిఐలకు ఫోన్ ద్వారా మాట్లాడి సమస్య స్థితిని మరియు పరిష్కారానికి సూచనలు చేయడం జరిగింది. ప్రజలు నిర్భయంగా, మూడో వ్యక్తి ప్రమేయం లేకుండా ఎలాంటి, పైరవీలు లేకుండా స్వచ్ఛందంగా పోలీసు సేవల్ని వినియోగించుకుంటూ, వారి వారి సమస్యలు చట్ట ప్రకారం పరిష్కరించుకొనేల, పోలీసులు ప్రజలకు మరింత దగ్గరయ్యేలా, శాంతి భద్రతలు పరిరక్షిస్తూ ముందుకు సాగడమే లక్ష్యంగా జిల్లా పోలీస్ శాఖ పని చేస్తుందని జిల్లా ఎస్పీ తెలియజేశారు. ప్రజా సమస్యలు పై ఫిర్యాదులు నేరుగా స్వీకరిస్తూ ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమం ద్వారా సమస్యలు పరిష్కారిస్తున్నామని తెలియజేశారు.

# మిడ్జిల్ మండలంలో ఉచిత మెగా వైద్య శిబిరం

### - వైద్య శిబిరంలో 300 మందికి ఉచితంగా ఎటువంటి డాక్టర్ కన్సల్టేషన్ ఫీజు లేకుండా అన్నీ రకాల పరీక్షలు




**మిడ్జిల్ మేజర్ న్యూస్ :** మిడ్జిల్ మండల పరిధి వడియాల్ గ్రామంలో ఆశ్రయం హ్యాండ్ ఆఫ్ హెూప్ మరియు హేబినజర్ వారి ద్వారా గ్రామం లో ఉచిత మెగా వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ వైద్య శిబిరంలో 300 మందికి ఉచితంగా ఎటువంటి డాక్టర్ కన్సల్టేషన్ ఫీజు లేకుండా రక్త పరీక్షలు, బిపి , షుగర్, ఎక్స్-రే, ఇ సి జి, కంటి పరీక్షలు మరియు అద్దాలు పంపిణీ చేయడం జరిగింది అని మెడికల్ క్యాంపు టీమ్ లీడర్ జంగా జయరాజు తెలిపారు. ఈ మెడికల్ క్యాంపులో ఎక్సరే మరియు ఈసీజీ, పంటి పరీక్షలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో డాక్టర్స్ స్వాతి, భారత్, భక్తసింగ్, మానోజ్ఞ, సంపత్ మరియు ఆశ్రయం పారామెడికల్ స్టాఫ్ మరియు ల్యాబ్ టెక్నీషియన్స్ కుసుమ ఫార్మసీ స్వామి, సమూయేలు, నరసింహ, వెంకట్ , సొలొమోను, కాంగ్రెస్ నాయకులు వెంకటేష్ గౌడ్ ,గడ్డల విజయ్ కుమార్ , పరిమళ రాజు, వెంకటయ్య, దుబ్బ సుకుమార్ ,జాన్ పాస్టర్ , కోళ్ళ రామ్ , గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఉద్యోగికి బదిలీ తప్పదు

### - టైపిస్టు సంజీవులు ను సన్మానించిన తహసిల్దార్ కె, ఎల్లన్న



**చిన్నచింతకుంట మేజర్‌న్యూస్** ,ప్రభుత్వ కార్యాలయాల్లో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులకు బదిలీలు తప్పవని మండల తహసిల్దార్ కే ఎల్లన్న అన్నారు సోమవారము మండల కేంద్రంలో చిన్నచింతకుంట తహ సిల్దార్ కార్యాలయంలో టైపిస్టుగా విధుల ను నిర్వహిస్తున్న సంజీవ బదిలీపై హన్వాడ మండలం , మండల అసిస్టెంట్ రెవెన్యూ ఇన్స్ స్పెక్టర్ గా బదిలీపై వెళ్లడం జరిగింది తహసిల్దార్ కార్యాలయం ఆధ్వర్యంలో టైపిస్టు సంజీవ కు ఘనంగా పూలమాల శాలువాతో తహసిల్దార్ కేఎల్లన్న డిప్యూటీ తహసిల్దార్, చంద్రశేఖర్ సీనియర్ అసిస్టెంట్ క్రాంతి గౌడ్ గిర్ధవర్లు తిరుపతయ్య అమీద్ సిబ్బంది ఘనంగా సత్కరించారు ఈ సందర్భంగా తహ సిల్దార్ మాట్లాడుతూ ప్రభుత్వ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న ప్రతి ఉద్యోగికి బదిలీలు తప్పవని తెలిపారు టైపిస్టు, సంజీవ ,విధి నిర్వహణలో ప్రజలకు చేసిన సేవలు మరువలేనివని ఆయన కొనియాడారు జూనియర్ అసిస్టెంట్లు వనిత, నర్మద, రికార్డ్ అసిస్టెంట్లు నరసయ్య, ధరణి ఆపరేటర్ ప్రశాంత్ గౌడ్ కంప్యూటర్ ఆపరేటర్, రాంబాబు, చైల్ మెన్, శాంతన్న, సిబ్బంది పాల్గొన్నారు,

## సి ఈ ఐ ఆర్ పరిజ్ఞానంతో గుర్తించి బాధితులకు ఫోన్లో అప్పగింత

**గోపాలపేట మేజర్ న్యూస్ :** పోగొట్టుకున్న సెల్ ఫోన్ లను సి ఈ ఐ ఆర్ పరిజ్ఞానంతో గుర్తించి బాధితులకు అప్పగించినట్లు ఎస్సై నరేష్ కుమార్ తెలిపారు వివరాలు ఇలా ఉన్నాయి మండల పరిధిలోని పలికేపాడు గ్రామానికి చెందిన ఎర్ర మోని శివయ్య జనవరి 10 తేదీన తల సెల్ఫోన్ పోగొట్టుకొని పోయిందని పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసుకున్నామని అదేవిధంగా మండల కేంద్రంలో చెందిన బోడి సాయి సెల్ఫోన్ 8 ఆగస్టు 20 24 రోజున పోయిందని అదేవిధంగా మండల కేంద్రంలో చెందిన నలబోతుల కురుమయ్య 8 అక్టోబర్ 20 24 రోజున సెల్ఫోన్ పోయిందని ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసుకొని సి ఈ ఐ ఆర్ పరిజ్ఞానంతో గుర్తించి సోమవారం నాడు బాధితులకు అప్పగించినట్లు ఎస్సై తెలిపారు

## వనపర్తి హిందూవాహిని సభ్యులను అభినందించిన జిల్లా ఎస్పీ రావుల గిరిధర్

**వనపర్తి క్రైమ్ మేజర్ న్యూస్ :** ఛత్రపతి శివాజీ జయంతి శోభాయాత్ర సందర్భంగా ఎటువంటి శబ్ద కాలుష్యం లేకుండా డీజే లు వినియోగించకుండ సాంస్కృతిక కార్యక్రమాలతో శోభాయాత్రను ఘనంగా నిర్వహించినందుకు సోమవారం రోజు వనపర్తి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ హిందూ వాహిని జిల్లా అధ్యక్షుడు అరుణ్ మరియు పట్టణ అధ్యక్షుడు నందు మరియు యువకులకు అభినందించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. ఇక ముందు జరిగే వినాయక చవితి ఉత్సవాలలో, నిమజ్జన కార్యక్రమాలో కూడా డిజె లాంటివి మ్యూజిక్ నివారించి సాంస్కృతిక కార్యక్రమాలు భజనలు ,చెక్కభజన,కోలాటం వంటి ప్రోత్సహించాలని సూచించారు. అదేవిధంగా ప్రతి ఒక్కరికి సామాజిక బాధ్యత చేపట్టాల్సిన అవసరం ఉందని గుర్తు చేశారు వ్యక్తిగత అభివృద్ధి పెంపొందించుకుంటూ సమాజ సేవలో పాల్పంచుకోవాలని సూచించారు... ఈ సమావేశం తర్వాత వనపర్తి జిల్లా ప్రజల భద్రత ను కాపాడుతున్న , గంజాయి మరియు డ్రగ్స్ పై ఉక్కుపాదం మోప్తున్న ఎస్పీ గిరిధర్ కి శాలువాతో సన్మంచిన యువకులు అరుణ్ , నంద , మల్లికార్జున్, అఖిల్ , దివాకర్ తదితరులు పాల్గొన్నారు

## బిజెపి ఎస్టి మోర్చా జిల్లా అధ్యక్షులు, ఎస్టి మోర్చాజిల్లా కమిటీలో నూతనంగా జిల్లా ఉపాధ్యక్షులుగాల నియామకం



**వనపర్తి టౌన్ మేజర్ న్యూస్ :** భారతీయ జనతా పార్టీ ఎస్టి మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు రాజు నాయక్ ని సోమవారం రోజు వనపర్తి జిల్లా బిజెపి కార్యాలయంలో ఎస్టి మోర్చా జిల్లా అధ్యక్షులు రవి నాయక్ నియామక పత్రమును అందజేశారు ఈ సందర్భంగా ఎస్టి మోర్చాజిల్లా అధ్యక్షులు రవి నాయక్ మాట్లాడుతూ వనపర్తి జిల్లాలోని గిరిజన ప్రజల యొక్క ఇబ్బందులను వారి అభివృద్ధి కొరకై పనిచేయాలని అదేవిధంగా భారతీయ జనతా పార్టీ బలోపితం చేయాలని, ప్రతి తాండలో బిజెపి జెండాను ఎగిరేయాలని వారు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎస్టి మోర్చా ప్రధాన కార్యదర్శి రామకృష్ణ వనపర్తి పట్టణ అధ్యక్షులు రాజశేఖర్ గౌడ్ పెద్దమందడి మండల అధ్యక్షులు చెన్నయ్య ఎస్టి మోర్చా కమిటీ మెంబర్స్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## ఉచితంగా పరీక్ష మెటీరియల్ పంపిణి చేసిన పాఠశాల పూర్వ విద్యార్థి

### - పదవ తరగతి ఫలితాల్లో మండల టాపర్ కు ? 5016, రెండవ టాపర్ కు ? 3016 ఇచ్చిన పూర్వ విద్యార్థి



**ఐజ మేజర్ న్యూస్ :** అయిజ మండల పరిధిలోని మేడికొండ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు సోమవారం ఉచితంగా పరీక్ష మెటీరియల్ పంపిణి చేశారు. గ్రామానికి చెందిన పాఠశాల పూర్వ విద్యార్థి చాంద్ బాష తన కూతురు జోహా పుట్టినరోజు సందర్భంగా పదవ తరగతి చదివే 46మంది విద్యార్థులకుపరీక్ష ప్యాడ్,పెన్నులు, పెన్సిల్లు,జామెట్రిబాక్స్ లతో పాటు మరో ఐదు మెటీరియల్స్ ను విద్యార్థులకు అందజేశారు. అంతే కాకుండా మేడికొండ ప్రభుత్వ పాఠశాల నుండి పదవ తరగతి ఫలితాల్లో అయిజ మండల టాపర్ గా నిలిస్తే ఆ విద్యార్థికి రూ, 5016, రెండవ టాపర్ కు రూ, 3016 లు తానూ స్వంతంగా ఇవ్వనున్నట్లు ఆయన ప్రకటించారు. తానూ ఈ పాఠశాలలోనే చదివి ఈ రోజు హైదరాబాద్ స్థిరపడ్డానని విద్యార్థులకు తెలిపారు. జీవితాన్ని ఉన్నత స్థాయిలో ఉంచే ఏకైక మార్గం చదువు మాత్రమే అని ఆయన విద్యార్థులకు సూచించారు. ప్రస్తుతం టెక్నాలజీ పెరిగిందని దాన్ని విద్యార్థులు తమ ఎదుగులకు ఉపయోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు తిమ్మారెడ్డి, మోటివేషనల్ స్పీకర్ వెంకటేష్, ఉపాధ్యాయులు చిన్న తిమ్మప్ప, ఎబేలు, రామానాయుడు, నర్సింహులు, రుక్మాత్, జగదీశ్, రూతు, అనుపమ లతో పాటు గ్రామస్తులు చిన్న మహబూబ్ బాషా, మేరాజ్, ఫరాజ్, మదీహ, మదియాన్, అయాన్, మైబు, మహమ్మద్, మైబు, ఊసేని తదితరులు పాల్గొన్నారు.

## పెబ్బేర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల లో రెండవ సంవత్సర విద్యార్థులకు వీడ్కోలు



**వనపర్తి టౌన్ మేజర్ న్యూస్ :** పెబ్బేర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల లో ఈరోజు అనగా సోమవారం నాడు రెండవ సంవత్సర విద్యార్థులకు, మొదటి సంవత్సరం విద్యార్థులు వీడ్కోలు కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ ఫేర్వెల్ పార్టీ కార్యక్రమానికి కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపల్ ఓబుల్ రెడ్డి అధ్యక్షత వహించడం జరిగింది. విద్యార్థులు కళాశాలలో చేరి చదువుకోవడం రెండు సంవత్సరాల అనుబంధాన్ని గుర్తు చేసుకుని అధ్యాపకుల యొక్క బోధన పద్ధతులు, అధ్యాపకుల యొక్క కృషి గురించి, పాఠ్యాంశాల విషయాల గురించి తమ ఉపన్యాసాలలో తెలియజేశారు. రెండు సంవత్సరాలు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదువుకుని అధ్యాపకులతో, జూనియర్ విద్యార్థులతో మంచి అనుబంధ నేర్పరచుకుని వెళుతున్నందుకు బాధగా ఉందని రెండవ సంవత్సరం చదువుతున్న విద్యార్థులు ఆవేదను బాధను వ్యక్తం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి ప్రిన్సిపాల్ ఓబుల్ రెడ్డి మాట్లాడుతూ. మార్చిలో జరిగే యాన్యువల్ పరీక్షల లో మంచి ఉత్తమ ఫలితాలను సాధించి కళాశాలకు, అమ్మ నాన్న,లకు మీ ఊరికి, మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని సూచించడం జరిగింది. కష్టపడే తత్వం ఉన్న విద్యార్థులు కచ్చితంగా ఫలితాలను సాధిస్తారని తెలియజేశారు. మార్చిలో జరిగే పరీక్షలలో మంచి ఉత్తమ ర్యాంకులు సాధించే విద్యార్థులకు, వారికి వచ్చే విద్య సంవత్సరంలో కళాశాల పిలిపించి సన్మానంతో పాటు మంచి ప్రైజ్ మనీ ఉంటుందని తెలియజేశారు. కళాశాల అధ్యాపకులు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం మన కళాశాలలో మంచి ర్యాంక్ స్టూడెంట్స్ ఉన్నారని, జిల్లా స్థాయిలో ప్రైవేటు కళాశాల ధీటుగా మంచి మార్కులు ర్యాంకులు సాధిస్తూ కళాశాలకు పేరు ప్రఖ్యాతలు తీసుకువస్తున్నారని అధ్యాపకులు తెలియజేశారు. మన జీవితం బాగుండాలంటే చదివే ఉత్తమమైన ఫలితాన్నిస్తుందని, జీవితానికి సన్మార్గాన్ని చూపిస్తుందని తెలియజేశారు, ఈ కార్యక్రమంలో పొలిటికల్ సైన్స్ ఆధ్యాపకుడు సి కృష్ణయ్య ప్రీ ఫైనల్ లో పరీక్షలలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు, చామంతి, అంజలి, సోనీ, భార్గవి, జయరాం కు సమయం విలువ చాలా ముఖ్యమైనదని వారికి సొంత ఖర్చులతో, విద్యార్థులకు వాచీలు ప్రధానం చేయడం జరిగింది. సాయి లోకేష్ కు ఉత్తమ ఫలితాలు సాధించినందుకు ఇన్చార్జి ప్రిన్సిపల్ ఓబుల్ రెడ్డి జనరల్ నాలెడ్జ్ బుక్కును ప్రజెంట్ చేయడం జరిగింది. కళాశాల విద్యార్థులకు అందరికీ అధ్యాపకులు భోజనాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి ప్రిన్సిపల్ ఓబుల్ రెడ్డి, అధ్యాపకులు, బోధ నేతల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు

## చిన్ననా మీకీది తగునా, రేవల్లి కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వాడల పర్వతాలు



**రేవల్లి మేజర్ న్యూస్ :** గోపాల్ పేట మండలం లో పోలికేపాడు గ్రామ శివారు లో బుద్దారం గండి దగ్గర కొత్తగా మంజూరు అయిన అగ్రికల్చర్ మార్కెట్టు యార్డ్ కు శనివారం శంకుస్థాపన చేయడానికి వచ్చిన మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు ని తన అనుచరుల చే జిల్లెల్ల చిన్నారెడ్డి అడ్డుకున్న సంఘటన జరిగింది. దీని పై సోమవారం రేవల్లి కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వాడల పర్వతాలు పత్రిక ముఖంగా కొన్ని విషయాలు జిల్లెల్ల చిన్నారెడ్డి ని అడుగుతున్న వాటికీ సమాధానం చెప్పాలి అని కోరారు. చిన్నా రెడ్డి 4 సార్లు ఎమ్మెల్యే , ఒకసారి మంత్రి ఉండి చేయలేని అభివృద్ధిని, ప్రస్తుత ఎమ్మెల్యే తూడి మేఘరెడ్డి 14 నెలలలో అభివృద్ధి చేసి చూపించడం మీరు జీర్ణించు కోలేక పోతున్నారు, గతంలో ఉమ్మడి గోపాల్ పేట్ మార్కెట్ యార్డ్ నాగర్ కర్నూల్ కు ఉన్నది, మనకు ఒక డైరెక్టర్ పోస్ట్ ఇచ్చేవారు, మీరు మంత్రిగాని, మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి ఎందుకు మార్కెట్ తేలేకపోయారు, ఎమ్మెల్యే తూడి మేఘ రెడ్డి తెచ్చినందుకు మీరు జీర్నిచ్చుకోలేకపోతున్నారు. చిన్నారెడ్డి 2018 లో ఎన్నికలో ఓడిపోయినతరువాత మాజీ జడ్పీటీసీ రాజేశ్వర్ రెడ్డి గత 10 సంవత్సరాలు మీవేంటే లేడు ఆయన తో వచ్చి మార్కెట్ యార్డ్ ఓపెనింగ్ వచ్చి అడ్డుకోవడం సిగ్గు చేటు కదా, గత 10 సంవత్సరాలలో మీ రాజకీయ జీవితం ఎక్కడ, ఇప్పుడు వచ్చి 10 సంవత్సరాలు కష్టపడ్డం అని చెప్పండి మీ విజ్ఞత కు వదిలేస్తునం. 2018 ఎలక్షన్ లో మిమ్మల్ని తిట్టినా అవతలి పార్టీ వాళ్ళ ను ఇప్పుడు కాంగ్రెస్ పార్టీలో చేర్చుకొన్నారు. అది మీ ఆత్మ పరిశీలన చేసుకోండి. ప్రెస్ మీట్ లొ 70కి మి , 120 కి మి లు పాద యాత్ర చేశారు అన్నారు వనపర్తి లో ని అన్ని గ్రామాలు ప్రతి ఇల్లు తిరిగి కాంగ్రెస్ గ్రాఫ్ పెంచినం అన్నారు, మేము కూడా మీతో పాటు రేవల్లి మండలం లో అన్ని గ్రామాలు పాదయాత్ర లో ఇల్లుళు తిరిగాము మరి మాకు గాని మా కార్యకర్తలకు ఏమి ఇచ్చారు, 2023 ఎలక్షన్స్ లో మేఘరెడ్డి గెలిచక చిన్నా రెడ్డి తెరాస పార్టీ మండల అధ్యక్షులు రఘురామ్ రావు కు, గొల్లపల్లి అర్జున్ రావు కు 3 సంవత్సరాల కింద వేసిన సిమెంట్ రోడ్స్ కు ఎట్లా ప్రొసీడింగ్ ఇస్తారు,చిన్ననా మీకీది తగునా అని అడుగుతున్న అని చెప్పారు

## తెలంగాణ విభజన హామీలు గాలికి వదిలేసిన కేంద్రబడ్జెట్..!!



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** బయ్యారాం ఉక్కు పరిశ్రమ,ఖాజీపేటలో రైల్వే కోచ్ ఫ్యాక్టరీ, ప్రాజెక్టులకు జాతీయ హెూదా, హై స్పీడ్ రైల్వే లైన్ తదితర కేంద్రం ప్రభుత్వం ఇచ్చిన హామీలలో ఏ ఒక్కటి కూడా నెరవేర్చేందుకు ఈ బడ్జెట్ లో ప్రస్తావించలేదని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి సాగర్ విమర్శించారు. సోమవారం రోజు జిల్లా కేంద్రంలో అంబేద్కర్ భవన్‌లో సిఐటియు, వ్యవసాయ కార్మిక సంఘం, రైతు సంఘం జిల్లా కమీటీ ల ఆద్వర్యంలో గోపాల్ అధక్షతన జరిగిన జిల్లా సదస్సుకు ఆయన మఖ్యవక్తగా హాజరై మాట్లాడారు. వ్యవసాయ రంగంలో సబ్సీడీల తగ్గింపు, జాతీయ గ్రామీణ ఉపాధికి సరిపడు నిధులు కేటాయించపోవడం దారుణమన్నారు ఆకలిసూచిలో భారత దేశం 105 వ స్థానంలో ఉందని, సేంద్రియ పంటలకు వెళ్లితే పంటకు దిగుబడి తగ్గుతుంది. నరేంద్ర మోడీ అధికారంలోకి వచ్చిన తరవాత దేశవ్యాప్తంగా ఒక లక్షమంది రైతుల ఆత్మ హత్యలు జరిగాయని ఆయన అన్నారు. వ్యవసాయ పరిశోధనను ప్రైవేట్ వారికి అప్పజెప్పేందుకు నిర్ణయించినారని, ఉపాధి హామీ పథకం కు అరకొర నిధులు 86 వేల కోట్లు కేటాయించారు. కనీసం 3 లక్షల కోట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. బడా పారిశ్రామిక వేత్తలకు 22 శతం పన్ను ఉద్యోగస్తులకు మాత్రం 30 శతం పన్ను వేస్తున్నారు, దేశంలో 1 శాతం మంది సంపన్నుల చేతిలో 40 శాతం సంపద కేంద్రీకరించబడిందన్నారు. బీమా కాంపెనీలకు 25 శాతం పంటల భీమ డబ్బులు వెల్తున్నాయని విమర్శించారు 100 మంది నుండి 200 మంది బిలియనీర్లు అయ్యారు తప్ప దేశంలో పేదరికం నిర్మూలించబడలేదన్నారు. అంతర్జాతీయంగా 18 శాతం ముడి చమురు రేట్లు తగ్గినా పెట్రోల్‌డిజిల్ ధరలు తగ్గడం లేదు, మిర్చి రేటు క్వింటాల్ కు 50 వేల నండి 15 వేలకు పడిపోయింది. పత్తి,ధరలు తగ్గాయి. ధరల స్థిరీకరణ నిధులు కేటాయించడంలో కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా ఉన్నదన్నారు. పప్పులు నూనెలు విదేశాలనుండి దిగుమతి అవుతున్నాయి. 14 రకలా చౌక ధర దుకాణాల ద్వారా అందివ్వాలని అన్నారు. కార్మిక కనీస వేతనం, ఉద్యోగ భద్రత,ప్రమాద భీమా సౌకార్యాల గురించి పట్టించుకోలేదన్నారు. ఈ సదాస్సు లో సిఐటియు జిల్లా అధ్యక్షులు వెంకట్రామిరెడ్డి, రైతు సంఘం జిల్లా కార్యదర్శి అధ్యక్షులు అంజిలయ్య గౌడ్, సిఐటియు జిల్లా కార్యదర్శి బాల్ రాం,పాల్గోని మాట్లాడారు. ప్రజా సంఘాల నాయకులు గోవింద్ రాజ్, దస్తప్ప, శివకుమార్, అశోక్, బొమ్మన్‌పాడ్ బలరాం, మహమ్మద్ అలీ,నరహరి, పవన్,మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఇంటి పన్ను చెల్లించకపోతే నల్ల కలెక్షన్ కట్ : కమిషనర్ మహమ్మద్ షేక్



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** ఇంటి పన్ను చెల్లించకపోతే నల్ల కలెక్షన్ కట్ చేయడం జరుగుతుందని మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ షేక్ తెలిపారు. సోమవారం ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ బకాయిలు లేకుండా ఇంటి పన్నును చెల్లించి మున్సిపల్ అభివృద్ధికి సహకరించాలని కమీషనర్ కోరారు, ఆస్తి పన్ను బకాయిలు చెల్లించాలని పట్టణ ప్రజలకు నోటీసులు జారీ చేస్తున్నట్లు తెలిపారు, ఆస్తి పన్ను చెల్లించాలని పలు మార్లు మున్సిపల్ సిబ్బంది వెళ్లిన స్పందించని వారి ఇంటి నల్ల కలెక్షన్ తొలగిస్తున్నట్లు కమిషనర్ తెలిపారు, ప్రతి ఒక్కరు సకాలంలో ఆస్తి పన్ను చెల్లించాలని కమిషనర్ మహమ్మద్ షేక్ కోరారు.

## ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాలలో భాగంగా గోడ పత్రికను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ బి. ఎం. సంతోష్



**గద్వాల మేజర్ న్యూస్:** జిల్లాలో ఈనెల 24 నుండి 28 వరకు ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాలు నిర్వహించి బ్యాంకు లావాదేవీలపై మహిళలకు అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ బి.ఎం. సంతోష్ అన్నారు. సోమవారం కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో అధికారులతో కలిసి గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మహిళలకు పొదుపు, బ్యాంకులలో అకౌంట్ తెరవడం, బ్యాంకుల ద్వారా రుణాలు పొందడం తదితర 65 అంశాలపై వారం రోజుల పాటు జిల్లాలోని అన్ని మండల కేంద్రంలో బ్యాంకర్లు ఆర్థిక అక్షరాస్యత కార్యక్రమాలు నిర్వహించి అవగాహన కల్పించాలని సూచించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు లక్ష్మీనారాయణ, నర్సింగరావు, ఎల్ డి ఎం అయ్యప్ప రెడ్డి లతో పాటు జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## ఆర్థిక అక్షరాస్యతే ఐశ్వర్యానికి బాట : కలెక్టర్ సిక్తా పట్నాయక్



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** ఆర్థికఅక్షరాస్యత ఐశ్వర్యానికి బాట వేస్తుందని ప్రతి ఒక్కరూ తెలుసుకోవా లని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆద్వర్యంలో ఆర్థిక అక్షరాస్యతా వారోత్సవాలు ఈనెల 24 నుండి 28 వరకు నిర్వహించడం జరుగుతుంది. ఇందుకు గాను ఆర్బిఐ వారిచే ప్రచురించ బడిన పోస్టర్ లను సోమవారం జిల్లా కలెక్టర్ సిక్త పట్నాయక్ చేతుల మీదుగా ఆవిష్క రించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎల్డిఎం. విజయ్ కుమార్ మాట్లాడుతూ ఈ నెల 24 నుండి 28 వరుకు నిర్వహిస్తున్న ఆర్థిక అక్షరా స్యతా వారోత్సవాలు ముక్యం గా మహిళలను మూడు వర్గాలుగా గుర్తించడం జరిగించన్నారు. జీతాలు తీసుకొనే వారు , వ్యాపారాలు చేసే వారు, గృహీణులు ఉద్దేశించి ఆర్థిక అక్షరాశ్యత కేంద్రాలు బ్యాంకులు ద్వారా పలు కార్యక్రమాలు నిర్వహిం చడం జరుగుతుందన్నారు. ఆర్థిక అక్షరాశ్యత ఐశ్వర్యానికి బాట వివిద రకాల సురక్షితమైన పొదుపు మార్గాలను ఎంచుకొని బావిష్యత్తు ఆర్థిక అవస రాలకు'తగ్గట్టు పొదుపు చేసుకొనడం ద్వారా వారు ఆర్థికంగా బాలపడతారని తెలిపారు. పొదుపు చేసే వనిత సాదిస్తుంది ఘనత అని వ్యాక్యాణించారు. ఈ కార్యక్రమంలో లీడ్ బ్యాంక్ మేనేజర్ విజయ్ కుమార్,మరియు కలెక్టర్ ఆఫీసు మహిళా ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టులకు ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలి

## -కలెక్టరేట్ ఎదుట టీడబ్ల్యూజేఎఫ్ నిరసన -మద్దతు తెలియజేసిన ప్రజాసంఘాలు




**పాలమూరు మేజర్ న్యూస్ :** మహబూబ్ నగర్ నియోజకవర్గ పరిధిలోని జర్నలిస్టులందరికీ తక్షణమే ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ డిమాండ్ చేసింది. ఆ సంఘం రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు సోమవారం మహబూబ్‌నగర్ కలెక్టరేట్ ఎదుట నిరసన కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమానికి పలు ప్రజాసంఘాలు, కుల సంఘాలు మద్దతు ప్రకటించాయి. మహబూబ్నగర్ జిల్లా కేంద్రంలో పనిచేస్తున్న జర్నలిస్టులకను అర్హులుగా గుర్తించి ఇందిరమ్మ ఇండ్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. మహబూబ్నగర్ పట్టణం మౌలాలి గుట్ట వద్ద నిర్మించిన డబల్ బెడ్ రూమ్ ఇండ్లను అర్హత కలిగిన జర్నలిస్టులకు గత ప్రభుత్వం కేటాయించిందని వారందరికీ యధావిధిగా ఇండ్లను వెంటనే అప్పగించాలని కోరారు. ఎస్వీఎస్ గుట్ట వద్ద జర్నలిస్టులకు కేటాయించిన ఇండ్లను యధావిధిగా కొనసాగిస్తూ వారికి పెండింగ్ బిల్లులను చెల్లించాలని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వ హయాంలో కొందరు సీనియర్ జర్నలిస్టులు అన్యాయం జరిగిందని సరిచేసి అర్హత కలిగిన ప్రతి జర్నలిస్టుకు గూడు కల్పించే లా జిల్లా కలెక్టర్ , స్థానిక శాసనసభ్యులు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. దీర్ఘకాలికంగా అపరిష్కృతంగా ఉన్న జర్నలిస్టుల సమస్యలను తక్షణం ప్రభుత్వం పరిష్కరించాలని కోరారు. జర్నలిస్టుల ఇండ్ల స్థలాలు, అక్రిడిటేషన్ కార్డులు, హెల్త్ కార్డులు, పెన్షన్ స్కీం, దాడుల నివారణకు ప్రత్యేక కమిటీలు ఏర్పాటు, చిన్న మధ్య తరహా పత్రికలకు ప్రభుత్వ గుర్తింపు ఇవ్వడంతోపాటు అడ్వర్టైజ్మెంట్ కేటాయించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో టిడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు డాక్టర్ బండి విజయకుమార్, కమిటీ నాయకులు మహమ్మద్ రఫీ, జిల్లా ప్రధాన కార్యదర్శి ములకలపల్లి గోపాల్, ఫెడరేషన్ నాయకులు మెట్టుకాడి ప్రభాకర్, ఉమామహేశ్వరరావు, పసుపుల శ్రీనివాస్, ఎంవి రమణ, ముయిజ్ ఖాన్, సీనియర్ జర్నలిస్టులు సాజిదా సికిందర్, వై నర్సింలు, ప్రజాసంఘాల నాయకులు సింగిరెడ్డి పరమేశ్వర్, నల్లవెల్లి కురుమూర్తి, పాతూరు రమేష్, వివిధ మండలాల జర్నలిస్టులు యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

## హైమాస్ట్ లైట్ల ప్రారంభ కార్యక్రమంలో ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి



**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** గ్రామాలలో ఏర్పాటుచేసే హైమాస్ట్ లైట్లతో పల్లెల్లో వెలుగులు నిండడంతో పాటు కొత్తదనం సంతరించుకుంటున్నాయని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు సోమవారం పెద్దమందడి మండలం పామిరెడ్డిపల్లి, చీకరు చెట్టు తండా, వీరాయపల్లి గ్రామాలలో ఏర్పాటుచేసిన, హైమాస్ట్ లైట్లు ఆయన ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దాదాపు రెండు లక్షల ఖర్చుతో ఏర్పాటు చేసే ఈ హైమాస్ట్ లైట్లతో గ్రామాలలోని కూడళ్ళు వెలుగులతో నిండిపోతున్నాయని, గ్రామీణులకు ఇవి ఎంతగానో ఉపయోగపడుతున్నాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు గ్రామాలలో ఏర్పాటు చేసిన ఈ హైమాస్ట్ లైట్ల నిర్వహణను సక్రమంగా చూసుకోవాలని ఎమ్మెల్యే సూచించారు కార్యక్రమంలో మాజీ సర్పంచులు సిద్దయ్య, తిక్కన్న, రాధాకృష్ణ తిరుపతి రెడ్డి, నాయకులు చందు, శ్రీశైలం, వెంకటయ్య, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు

## ఈనెల 24 నుండి ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాలు

### - పోస్టర్‌ను ఆవిష్కరించిన కలెక్టర్ విజయేందిరబోయి




**పాలమూరు మేజర్ న్యూస్ :** రిజర్వ్ బ్యాంక్ ఆద్వర్యంలో ఈ నెల 24 నుండి ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ విజయేందిర బోయి తెలిపారు.సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం సమావేశ మందిరం లో "ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాల" పోస్టర్ ను ఆమె ఆవిష్కరించారు భారతదేశంలో జరుపుకునే ఒక ప్రధాన కార్యక్రమం. ఆర్థిక అక్షరాస్యతను ప్రోత్సహించడం , ప్రజలలో ఆర్థిక అవగాహనను పెంచడం ఈ వారోత్సవాల లక్ష్యమన్నారు.ఈ ఏడాది "పొదుపు చేసే మహిళ సాధిస్తుంది ఘనత" అనే అంశంపై నిర్వహించనున్నట్లు తెలిపారు. లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ కల్వ భాస్కర్ మాట్లాడుతూ జిల్లాలో గ్రామ గ్రామాన ఆర్థిక అక్షరాస్యత అవగాహన కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందన్నారు. మహిళా మండలి,మహిళా వ్యాపార వేత్తలు,సాధారణ గృహిణి లు మూడు కేటగిరీ లకు చెందిన మహిళలకు ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాల్లో బాగంగా పొదుపు,అప్పు తీసుకుంటే ,ప్రభుత్వ సంస్థల ద్వారానే తీసుకోవాలని ,ప్రైవేట్ సంస్థలు,వ్యక్తుల నుండి తీసుకుంటే అధిక వడ్డీలు వసూలు చేసి ఆర్థికంగా నష్టం కలుగుతుందనే అంశాలపై అవగాహన కలిగించనున్నట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్,రెవెన్యూ అదనపు కలెక్టర్ మోహన్ రావు,అర్.డి. ఓ నవీన్,మున్సిపల్ కమిషనర్ మహేశ్వర్ రెడ్డి,జిల్లా బి.సి.అభివృద్ధి అధికారిణి ఇందిర,జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారిణి జరీనా బేగం,జిల్లా మత్స్య శాఖ అధికారిణి రాధ రోహిణి పాల్గొన్నారు.

## విద్యాబోధనలో సాంకేతిక విప్లవం ఏఐ



**కృష్ణ మేజర్‌న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకువచ్చిన ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ విద్యా బోధనలో పైలెట్ ప్రాజెక్టులో భాగంగా మండలంలోని ముడుమాల్ ప్రాథమిక పాఠశాలను ఎంపీక చేసి సోమవారం ఏఐ ల్యాబ్‌ను కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ విద్యార్థులు, వెనుకబడిన విద్యార్థులకు ఏఐ సాంకేతిక విద్యతో సామర్థ్యాలు , నైపుణ్యాలు మెరుగుపరచుకోవాలన్నారు. ప్రైవేట్ పాఠశాలల దీటుగా ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు విద్యాపరమైన వసతులు కల్పించినట్లు పేర్కొన్నారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ)తో బోధన విద్యార్థులకు వరంగా మారనున్నదని పిల్లలు ప్రతిరోజు కంప్యూటర్ ల్యాబ్‌ను వినియోగించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఢీ శేఖర్, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ జయమ్మ, ఉపాధ్యాయులు బి.శ్రీనివాస్, జి. రమేష్, రవికుమార్ ,భారతి, అస్మానిషాత్, జ్యోతి, పద్మవతమ్మ, తదితరులు పాల్గొన్నారు.

విలేకరులు కావలెను

సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక సూర్య లో
పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు

మహబూబ్‌నగర్ జిల్లా :
హన్వాడ, కౌకుంట్ల, మూసాపేట, భూత్పూర్
గద్వాల జిల్లా :
గద్వాల ప్రతినిధి, రూరల్, టౌన్, ఉండవెల్లి, కేటిదొడ్డి, గట్టు, రాజోలి, ఇటిక్యాల, ఎర్రవల్లి, వడ్డేపల్లి, మానోపాడు, అయిజ
నారాయణపేట జిల్లా : ఊట్కూర్, మరికల్, ధన్వాడ, మద్దూర్
వనపర్తి జిల్లా : వనపర్తి, రూరల్, పెబ్బేరు, పాన్‌గల్, ఖిల్లఘణపురం
నాగర్‌కర్నూల్ జిల్లా :
బల్మూర్, మన్ననూర్, కొల్లాపూర్, పెంట్లవెల్లి, పెద్దకొత్తపల్లి, కోడేరు, తాడూరు, ఉప్పునుంతల, తిమ్మాజిపేట

ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.
సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.

ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు
8008622757